నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 29-11-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 106 | పేజీలు: 4 | వెల: రూ.1/-

డాక్టర్‌ను కిడ్నాప్ చేసి హత్యచేశారా?

ఆ కోణంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): డాక్టర్ ప్రియాంక రెడ్డి హత్య కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ప్రియాంకను కిడ్నాప్ చేసి హత్యచేసినట్లుగా పోలీసులు గుర్తించారు. రాత్రి 9.30 గంటలకు సోదరికి ఫోన్ చేసి బైక్ కిందపడిపోయింది.. చుట్టు లారీడ్రైవర్లు ఉన్నారంటూ పేర్కొంది. సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. కేసును అతి త్వరలోనే ఛేదిస్తామని శంషాబాద్ డీసీపీ ప్రకాశ్ రెడ్డి తెలిపారు. స్కూటీ పార్కింగ్ అంశాలు, పంక్చర్ వేయించుకు వచ్చిన వ్యక్తి ఆచూకీ పంటి అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. రోజూలాగే స్కూటీ మీద ప్రియాంకారెడ్డి బుధవారం కూడా డ్యూటీకి వెళ్లింది. తిరిగి వస్తున్న సమయంలో స్కూటీ పాడైంది. దీంతో భయపడుతూ ప్రియాంక తనకు ఫోన్ చేసిందని మృతురాలి సోదరి మీడియాకు తెలిపారు. కొందరు లారీ డ్రైవర్లు స్కూటీని రిపేర్ చేయిస్తామని తీసుకెళ్లి.. దుకాణాలు మూసిఉన్నాయని మళ్లీ తీసుకొచ్చారని తనకు చెప్పిందన్నారు. అయితే భయంగా ఉందనడంతో అక్కడే ఉండవద్దని సమీపంలోని టోల్‌గేట్ వద్దకు వెళ్లమని తాను చెప్పినా.. వెళ్లలేదన్నారు. ఈ నేపథ్యంలో తన చె÷-లలెలు తిరిగిరాకపోవడం, ఇంతలోనే ఈ ఘోరం జరగడం తమను కలిచివేస్తోందని ఆమె కన్నీరుమున్నీరవుతున్నారు. గుర్తుతెలియని దుండగులు ప్రియాంకపై అత్యాచారం చేసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

హైదరాబాద్ హిమయత్‌నగర్‌లో కుర్సం గౌతమి అనే యువ గిరిజన పారిశ్రామివేత్త ఏర్పాటు చేసిన చిజియానో పిజ్జా సెంటర్‌ను ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్. చిత్రంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు ఉన్నారు.

అవకాశాలు ఇస్తే

గిరిజనులు ఎవరికి తీసిపోరు

– మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి

– పిజ్జాసెంటర్‌ను ప్రారంభించిన మంత్రులు కేటీఆర్, సత్యవతి

హైదరాబాద్, నవంబర్28(ఆర్ఎన్ఎ) : అవకాశాలు ఇస్తే తమ గిరిజన బిడ్డలు ఎవరికి తీసిపోరని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

సీఎం ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పథకం కింద కుర్సం గౌతమి అనే యువ గిరిజన పారిశ్రామివేత్త నగరంలోని హిమయత్‌నగర్‌లో చిజియానో పిజ్జా సెంటర్‌ను నెలకొల్పారు. ఈ పిజ్జా సెంటర్‌ను మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. పిజ్జా సెంటర్లలో పనిచేసే మా గిరిజన బిడ్డలు సీఎం కేసీఆర్ ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పథకం వల్ల ఆ పిజ్జా సెంటర్లకే నేడు యజమానులుగా మారారన్నారు. అవకాశాలు ఇస్తే ఎవరికి తీసిపోరని, తమ సమర్థత చాటుకుంటూ ప్రజలకు సేవ చేస్తారన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, స్పెషల్ సీఎస్ సోమేశ్ కుమార్, ట్రైకార్ డీ.జీ.ఎం. శంకర్ రావు, గిరిజనశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాలో దారుణం

రంగారెడ్డి,నవంబర్28(ఆర్ఎన్ఎ): రంగారెడ్డి జిల్లాలో దారుణం జరిగింది. యువ డాక్టర్ అయిన ప్రియాంక రెడ్డిని గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి హత్యచేసి పెట్రోల్ పోసి తగులబెట్టారు. షాద్‌నగర్ మండలం చటాన్ పల్లి గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది. చటాన్ పల్లి గ్రామం సమీపంలోని అండర్ బ్రిడ్జి కింద పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఒక యువతి మృతదేహం లభ్యం కాగా, పోలీసులు హత్యకు గురైన యువతి ప్రియాంక రెడ్డిగా ,ఆమె వెటర్నరీ డాక్టర్ అని గుర్తించారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో పోలీసులు యువతి మృతదేహాన్ని గుర్తించారు.

ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట లో ప్రియాంకరెడ్డి వెటర్నరీ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం విధులు ముగించుకొని వెళ్లే సమయంలో ప్రియాంక రెడ్డి బైక్ టైర్ పంక్చర్ అయింది. ఇదే అదనుగా ఒంటరిగా ఉన్న ఆమెను కొంతమంది లారీ డ్రైవర్లు యువతిని అత్యాచారం చేసి హత్య చేశారని తెలుస్తోంది. తరవాత ఆమెను పెట్రోల్ పోసి దుండగులు దగ్ధం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ దగ్గర ఈ ఘటన చోటు చేసుకోవడం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. ప్రియాంక రెడ్డి మృతితో ఆమె తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకొని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఎవరైనా ప్లాన్ చేసి ఈ పని చేశారా...? లేక లారీ డ్రైవర్లు ఈ ఘాతుకానికి పాల్పడ్డారా...? అనే విషయం పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల ప్రత్యేక బృందాల ద్వారా నిందితుల కోసం గాలిస్తున్నారు. పోస్టుమా ర్టం కొరకు షాద్ నగర్‌కు ప్రియాంక రెడ్డి మృతదేహాన్ని తర లించారు.

ప్రియాంక సోదరి మీడియాతో మాట్లాడుతూ ప్రియాం క బైక్ పంక్చర్ అయిందని తనతో చెప్పిందని తెలపారు. కొంతమంది బైక్‌ను బాగు చేసి ఇస్తామని చెప్పినట్లు తనతో చెప్పిందని, తనకు చాలా భయంగా ఉందని కూడా తనతో చెప్పిందని ప్రియాంక సోదరి మీ డియాకు చెప్పారు. ప్రియాంక సోదరి టోల్ బూత్ లో ఉండవని సలహా ఇచ్చినా ప్రియాంక ఆ సలహాను వినలేదని సమాచారం.

ప్రియాంకారెడ్డి స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ దగ్గర నర్సంపేట. దుండగులు చెటాన్‌పల్లి బైపాస్ రోడ్డు అండర్ బ్రిడ్జి కింద హతమార్చి తగులబెట్టారని తెలుస్తోంది. మృతదేహం పూర్తిగా కాలిపోయింది. ప్రియాంకారెడ్డి ఉదయం స్కూటీ మీద ఆఫీస్‌కు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో ఉండగా స్కూటీ పాడైపోయిందని సోదరికి ఫోన్ చేసి చెప్పింది. హైవేపై భయమవు తోందని తెలిపింది.

ఇంటికి కాల్ చేసిన కాసేపటికే ప్రియాంక ఫోన్ స్విచ్‌ఆఫ్ అయి ంది. తెల్లారేసరికి ప్రియాంకారెడ్డి మృతదే హం కాలిబూడిదైంది. మరోవైపు వెటర్నరీ డాక్టర్ ప్రియాంకారెడ్డి హత్య కేసులో కీలక విషయం వెలుగు చూసింది. ఆమె చివరి సారిగా తన స్నేహితురాలితో మాట్లాడిన ఫోన్ కాల్ రికార్డ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. చివరిసారి తన స్నేహితురాలితో ప్రియాంక ఫోన్‌లో మాట్లాడుతూ.. తన స్కూటీ పంక్చర్ అయ్యిందని వెల్లడించింది. ఓ లారీ డ్రైవర్ సహాయం చేస్తానని వచ్చాడని ఆమె తెలిపింది. తన స్కూటీని పంక్చర్ వేయిస్తానని క్లీనర్‌కు ఇచ్చి పంపించాడని.. కొద్ది సేపటికి వచ్చిన క్లీనర్ పంక్చర్ షాపు లేదన్నాడని తెలిపింది. తాను స్కూటీ తీసుకెళ్తానంటే అడ్డుపడుతున్నాడని.. వాడు దయ్యంలా ఉన్నాడని.. తనను కదలనివ్వడ్ం లేదని ప్రియాంక తెలిపింది. లారీ డ్రైవర్‌ను చూస్తే భయమేస్తోందని ప్రియాంక ఏడుస్తూ చెప్పింది. టోల్‌బూత్ దగ్గరకు వెళ్లి అక్కడ ఉండమని స్నేహితురాలు సలహా ఇచ్చింది. ప్రియాంక ఏడుస్తుండగానే ఫోన్ కట్ అయ్యిందని ప్రియాంక స్నేహితురాలు చెబుతోంది.

వెటర్నరీ డాక్టర్ ప్రియాంక దారుణ హత్య

అత్యాచారం చేసి, చంపేసి తగులబెట్టిన దుండగులు
రంగంలోకి దిగిన పోలీస్ బృందాలు
సిసి ఫుటేజీలు, ఇతర ఆనవాళ్ల ఆధారంగా దర్యాప్తు

బీజేపీ ఎంపీ సాధ్వి ప్రజ్ఞా సింగ్ వ్యాఖ్యలపై దుమారం

లోక్‌సభలో చర్చకు విపక్షాల పట్టు
చర్చకు అనుమతించని స్పీకర్ ఓం బిర్లా
ప్రభుత్వ తీరుకు నిరసనగా కాంగ్రెస్ వాకౌట్
కమిటీల నుంచి ప్రజ్ఞా పేరు తొలగించిన బిజెపి
గాంధీ ఎప్పటికీ మార్గదర్శకుడే అన్న రాజ్‌నాథ్

న్యూఢిల్లీ,నవంబరు28(ఆర్ఎన్ఎ): జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడంటూ బీజేపీ ఎంపీ సాధ్వి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది.

దీనిపై చర్చకు విపక్ష కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే దీనిపై చర్చించాల్సిన అవసరం లేదని స్పీకర్ ఓం బిర్లా స్పష్టంచేశారు. దీంతో నిరసనగా కాంగ్రెస్ లోక్‌సభ నుంచి వాకౌట్ చేసింది. అయితే ప్రజ్ఞా వ్యాఖ్యలతో బీజేపీ క్రమశిక్షణా చర్యలకు దిగింది. పార్లమెంటరీ పార్టీ సమావేశాల్లో పాల్గొనకుండా ఆమెపై వేటు వేసింది. ఢిఫెన్స్ ప్యానల్ నుంచి కూడా ఆమెను తొలగించింది. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కానీయకుండా చూసుకోవాలంటూ హెచ్చరికలు చేసింది. సాధ్వి వ్యాఖ్యలను తమ పార్టీ ఖండిస్తున్నట్టు బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. ఇలాటి వ్యాఖ్యలకు తమ పార్టీ ఎప్పుడూ మద్దతీయదని స్పష్టం చేశారు. కాగా, బీజేపీ క్రమశిక్షణా కమిటీ నుంచి కూడా సాధ్విని బహిష్కరించే అవకాశాలు ఉన్నట్టు పార్టీ వర్గాలు తెలిపారు. గత లోక్‌సభ భోపాల్ నియోజవర్గం నుంచి ఎంపీగా సాధ్వి గెలిచారు. మహాత్మాగాంధీ హంతకుడైన గాడ్సేను దేశభక్తుడంటూ గతంలోనూ వ్యాఖ్యానించి ఆమె తీవ్ర వివర్శలు ఎదుర్కొన్నారు. గాడ్సేను దేశభక్తుడన్న ప్రజ్ఞాపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై ప్రధాని మౌనంగా ఉంటారా అని ప్రశ్నించింది. ఇదే అంశంపై లోక్‌సభలో కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. మహాత్మాగాంధీ హత్యపై బీజేపీ ఎంపీ సాధ్వి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తప్పుపట్టారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), బీజేపీ మనసులో ఏదైతే ఉందో అదే సాధ్వి నోట పలికిందని అన్నారు. సాధ్విపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేయడమంటే తన విలువైన సమయాన్ని వృథా చేసుకోవడమేనని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆమె చెప్పిందేమిటి? ఆర్ఎస్ఎస్, బీజేపీ మనోగతమే ఆమె చెప్పింది. ఆమెపై చర్య తీసుకోమని డిమాండ్ చేయడం ద్వారా నా సమయం వృథా చేసుకోవాలని అనుకోవడం లేదు' అని గురువారంనాడు మీడియాతో మాట్లాడుతూ రాహుల్ అన్నారు. మహాత్మాగాంధీని బీజేపీ ఎంతగా ఆరాధిస్తుందో, వారి సెంటిమెంట్లు ఏమిటో ఏదో ఒక రూపంలో బయటకు వస్తూనే ఉంటాయని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ ప్రజ్ఞా వ్యాఖ్యలను రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్రంగా ఖండించారు. లోక్ సభలో మాట్లాడిన రాజ్ నాథ్ సింగ్..ప్రజ్ఞాసింగ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. గాడ్సేనే దేశభక్తుడంటూ ఏ పార్టీ నేతయైన, ఏ జాతి, మతం, కులానికి చెందిన వారైన సహించేది లేదన్నారు. గాంధీజీ దేశానికి మార్గదర్శి అన్న రాజ్ నాథ్ సింగ్..గతంలో, ప్రస్తుతం, భవిష్యత్‌లో కూడా దేశానికి గాంధీజీనే మార్గదర్శి అని స్పష్టం చేశారు. కాగా ప్రజ్ఞాసింగ్ వ్యాఖ్యలపై లోక్ సభలో విపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టించాయి. వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశాయి.

మహిళలపై ఆగని అకృత్యాలు

మరో ఇద్దరు మహిళల హత్య

హన్మకొండలో యువతిపై అత్యాచారం..హత్య
షాద్‌నగర్ వద్ద మహిళ దహనం

హైదరాబాద్,నవంబరు28(ఆర్ఎన్ఎ): అమ్మాయిలను రేప్ చేయడంఆ తరవాత హత్యచేయడం వటంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. అలాగే బాలికలను కూడా కిడ్నాప్ చేసి హతమారుస్తున్నారు. మసీదు బండలో ఓ బాలికను హతమార్చిన ఘటన మరువకముందే మళ్లీ అలాంటి ఘటనలు చోటుచేసుకుం టున్నాయి. వరంగల్ జిల్లా కేంద్రంలో 19 ఏళ్ల యువతి దారుణంగా హత్యకు గురైంది. హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్స్ వద్ద ఆ యువతి మృతదేహం లభించింది. అనుమానాస్పద రీతిలో ఆమె చనిపోయినట్లు అనుమానిసున్నారు. మృతురాలిని మానసగా గుర్తించారు. ఆమె నగరంలోని దీన్‌దయాల్ నగర్‌లో నివాసం ఉంటున్నది. నవంబర్ 27వ తేదీన ఆ యువతి పుట్టిన రోజు, అయితే బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకునేందుకు ఫ్రెండ్స్ ఇంటికి వెళ్లిన ఆ అమ్మాయి, బుధవారం రాత్రి శవమై కనిపించింది. యువతిని హత్య చేయడానికి ముందు అత్యాచారం చేసి ఉంటారని భావిస్తున్నారు. యువతి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తిం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. సుబేదారి పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి అనుమానాస్పద మృతి కేసుపై సుబేదారి సీఐ అజయ్ స్పందించారు. కేసు విచారణ వేగంగా కొనసాగుతోందన్నారు. 24గంటల్లో కేసును ఛేదిస్తామన్నారు. యువతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక యువతిపై గ్యాంగ్ రేప్ జరిగిందా? లేదా? అనేది తేలుతుందన్నారు. సీసీ కెమెరా దృశ్యాలు, ఘటనస్థలంలో దొరికిన ఆధారాలతో దర్యాప్తు వేగవంతం చేశామని అజయ్ స్పష్టం చేశారు. ఇకపోతే ఓ మహిళను హతమార్చి ఆపై గుర్తించకుండా తగులబెట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సమీపంలో ఈ దారుణ హత్య వెలుగు చూసింది. ఫరూక్‌నగర్ మండలం చటాన్ పల్లి గ్రామం వద్ద గల బైపాస్ రోడ్డులోని అండర్ బ్రిడ్జి కింద పూర్తిగా తగులబడిన స్థితిలో మహిళ మృతదేహం లభ్యమైంది. కొందరు మహిళను దారుణంగా హతమార్చి.. తగలబెట్టారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో.. పోలీసులు విచారణ చేపట్టారు. ఎక్కడో హత్య చేసి.. ఇక్కడకు తీసుకువచ్చి తగలబెట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దారుణంపై ఇప్పటికిప్పుడు ఎలాంటి వివరాలు వెల్లడించలేమని పోలీసులు తెలిపారు.

పూలే వర్ధంతి సందర్భంగా సందర్భంగా సూర్యాపేటలో ఆయన విగ్రహం వద్ద నివాళి అర్పించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

చనిపోయిన పేషెంట్ నగల చోరీ

ఆందోళనకు దిగిన బంధువులు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): చికిత్స పొందుతూ మరణించిన పేషెంట్ ఒంటిపైనున్న ఆభరణాలను ఆసుపత్రి సిబ్బంది దొంగిలించారంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. హైదరాబాద్‌లోని తిరుమలగిరి లోటస్ హిస్పిటల్‌లో ఈ దారుణం వెలుగు చూసింది. చనిపోయిన పేషంట్‌పై ఉన్న ఆభరణాలను లోటస్ ఆసుపత్రి సిబ్బంది దొంగిలించిందంటూ కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొత్త తహసిల్దారుగా వెంకట్‌రెడ్డి బాధ్యతలు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ కార్యాలయం తెరుచుకుంది. కొత్త తాసిల్దార్‌గా వెంకట్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎమ్మార్వో విజయారెడ్డిని పెట్రోల్ పోసి తగలబెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంచలనం సృష్టించింది. ఆమె చనిపోయి 24 రోజులు గడిచింది. ఇన్ని రోజుల తర్వాత అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ కార్యాలయ తలుపులు తెరుచుకున్నాయి. కొత్త తహసీల్దార్‌గా వెంకట్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు.

నిరుపేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్

చెక్కులను అందచేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

రంగారెడ్డ,నవంబర్28(ఆర్ఎన్ఎ): నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ శ్రీరామ రక్షగా నిలుస్తుందని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. పేదలకు వరంగా ఆపదలో ఉన్నవారికి డబ్బులు సమకూర్చడం జరుగుతోందని అన్నారు. రంగారెడ్డి జిల్లా శంబీపూర్ గ్రామంలో గల కార్యాలయంలో లబ్దిదారులు 12 మందికి ఆయన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. మొత్తం రూ.4,39,500 ను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు చేయూతనందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయవన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిలా పనిచేస్తుందన్నారు. నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందన్నారు. తన చేతుల మీదుగా చెక్కులు అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.



రంగారెడ్డి జిల్లా శంభీపూర్‌లో పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

హస్త కళలకు ప్రోత్సాహం: హోం మంత్రి మహమూద్ అలీ

హైదరాబాద్, నవంబర్ 28: తెలంగాణ రాష్ట్రం హస్తకళలను ప్రొత్సహించడంలో ముందుంటుందని రాష్ట్ర హోంమంత్రి మహమూద్‌అలీ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లో ఢిల్లీకి చెందిన హస్త్ కారిగార్ సొసైటీ ఆధ్వర్యంలో 16 రాష్ట్రాలకు చెందిన హస్త కళాకారులచేత చేయబడిన సాంప్రదాయ వస్త్రాలు, పలు రకాల ఆభరణాలు, మరిన్ని హస్తకళా వస్తువుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, సెట్విన్ చైర్మన్ ఇనాయత్‌అలీబాక్రీ హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హస్త కళాకారులను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేస్తున్నారన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, సంస్థ సెక్రెటరీ శర్మిస్తా లహరి మాట్లాడుతూ.. హస్తకళా కారులను ఆదరించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన అన్ని రకాల వస్తువులు కేవలం చేతి పనివారే చేశారని తెలిపారు. వీటి తయారీలో ఎక్కడా యంత్రాలను వాడలేదన్నారు. అంతే గాక ఇవి చేసిన వారు దివ్యాంగులని, వారిని తక్కువ చేసి చూడ కుండా ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రదర్శన డిసెంబర్ 1వ తేదీ వరకు ఉంటుందని, అందరూ వచ్చి చూసి వారికి సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

చరిత్రలో నేటినిజం

కం॥ పెట్రోలు ధరలు చుక్క చుక్క
పెట్రేగుచు పెరుగుచుండ పేదల కొరకై
చిత్రాలని జోల్చు కొనుచు
మెట్రో రైలే పరుగు పెట్టి యేలానరించెన్!!

(నవంబర్ 29 హైదరాబాద్‌లో మెట్రో ప్రారంభం)

-రాధశ్రీ
సెల్: 9494481210

పూలే గొప్ప సంఘ సంస్కర్త

నివాళి అర్పించిన టిఆర్ఎస్
చదువు గొప్పతనాన్ని చాటారన్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా పలు రాజకీయ పార్టీలు ఘనంగా నివాళులు అర్పించాయి. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది ,మహాత్మా జ్యోతిబా పూలే అని తెలంగాణ రాష్ట్ర సమతి తన ట్విట్టర్‌లో పేర్కొన్నది. పూలే వర్ధంతి సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ నివాళి అర్పించింది. మంత్రి కేటీఆర్ ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ నివాళి అర్పించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. పూలే 129వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని సూర్యాపేటలో పూలే విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పూలే సేవలను కొనియాడారు. చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత పూలేదేనన్నారు. పూలే స్ఫూర్తితో టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తుందన్నారు. పూలే ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీటీసీ జీడీ బిక్షం, గండూరి కృపాకర్, బీసీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ఇది మౌలిక వ్యవహారం కాదు..

నేటినిజం
శుక్రవారం 29-11-2019

దేశంలోని ప్రాంతీయ మాతృభాషల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం. అయితే ఆ చర్యల స్వరూప స్వభావాల గురించి వెల్లడి కావలసి ఉంది. అంతరించిపోతున్న జంతుజాలాన్ని, వృక్షజాలాన్ని, కళారీతులను, సంప్రదాయాలను పరిరక్షించడానికి ఉద్యమాలు జరుగుతున్నాయి, ప్రభుత్వాలు స్పందిస్తున్నాయి, చర్యలు తీసుకుంటున్నాయి. కానీ ఈ 'పరిరక్షణ' ఎక్కడో అక్కడ ఒకటి రెండు ప్రదర్శనశాలలలో, పరిరక్షక ప్రాంగణాలలో మాత్రమే ప్రస్ఫుటం అవుతోంది. భారతీయ భాషలకు సైతం అలాంటి "పరిరక్షణ"మాత్రమే ఏర్పడే దుస్థితి ఎంతో దూరం లేదన్నది విజ్ఞత వికసిస్తున్న వారికి స్ఫురిస్తున్న వాస్తవం! భాషా కేంద్రాలను నెలకొల్పడంవల్ల, విశ్వవిద్యాలయాలలో తెలుగు బోధన విభాగాన్ని, భారతీయ భాషల బోధన విభాగాన్ని ఏర్పాటుచేయడంవల్ల, మహాసమ్మేళనాలను నిర్వహించడంవల్ల ఈ భాషలు తప్పనిసరిగా కొన ఊపిరితో మిగిలి ఉంటాయి! కానీ అలాంటి "పరిరక్షణ" కేవలం ఆత్మవంచన, భారత జాతీయ ఆత్మవంచన! ప్రజలు తెలుగును మాట్లాడాలి, భారతీయ భాషలను మాట్లాడాలి. జనం నాలుకల యందు భాష జీవించడం అదీ! ఇలా మాట్లాడే వారందరూ తెలుగు లిపిలో, భారతీయ భాషల లిపిలో తెలుగును, ఆయా భారతీయ భాషలను వ్రాయగలగాలి, చదవగలగాలి. ఇతర భాషల పదాలతో తెలుగును కాని, భారతీయ భాషలను కాని సంకరం చేయకుండా భారతీయులు వ్రాయగలిగినప్పుడు మాత్రమే ఈ భాషలకు నిజమైన స్వరూప పరిరక్షణ! తెలుగు భాష ద్వారా తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేయగలగాలి. ఆ సాహిత్యం ద్వారా ప్రస్ఫుటిస్తున్న భారతీయ సంస్కార సమాహారాన్ని జీవన వ్యవహారంగా మలచుకోగలగాలి. ఇది స్వభావ పరిరక్షణ!! తెలుగు భాషకు అన్వయించే ఈ స్వరూప స్వభావ పరిరక్షణ సూత్రం అన్ని భారతీయ భాషలకూ అన్వయిస్తోంది. అందువల్ల తెలుగు భాష కాని మరో భారతీయ భాష కాని దేశంలోని ఆయా ప్రాంతాలలో పాలనా భాషగా, బోధన మాధ్యమ భాషగా, వాణిజ్య భాషగా, జనజీవన వ్యవహార మాధ్యమంగా పునరుద్ధరణకు నోచుకోవాలి! ఇలాంటి జాతీయ జీవన వ్యవస్థ అనాదిగా ఈ దేశంలో కొనసాగింది. బ్రిటన్ దురాక్రమణదారులు ఈ భారతీయ భాషా వ్యవస్థను ధ్వంసం చేశారు. భారతీయ భాషలో స్వచ్ఛత మాత్రం ఆంగ్ల పద సాంకర్యంతో చెడిపోయింది. కొన ఊపిరితోనైనా కుంటుతూ ఉన్న భారతీయ మాతృభాషలను పూర్తిగా నిర్మూలించడానికి ఒకటి తరువాత ఒకటిగా రాష్ట్ర ప్రభుత్వాలు నడుములను బిగిస్తున్నాయి. 'కెజి'స్థాయినుంచి కూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రవేశపెట్టాలన్న దురాలోచన ఈ 'నిర్మూలన'కార్యక్రమం. ఇప్పటికే ప్రభుత్వేతర, వాణిజ్య పాఠశాలల కార్పొరేట్ స్కూల్స్‌లో 'కెజి'స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమ బోధన కొనసాగుతోంది. దీనివల్ల భారతీయ భాషలు ఆంగ్ల పదజాలంతో సంకరం అయిపోయి కొన ఊపిరితో మాత్రం మిగిలి ఉన్నాయి. ఇక ప్రభుత్వ పాఠశాలలలో సైతం ఆంగ్ల మాధ్యమ బోధన మొదలయినట్టయితే తెలుగు, భారతీయ భాషలు 'పరిరక్షక కేంద్రాల'కు "పురాతత్త్వ నిలయాల"కు మాత్రమే పరిమితం అయిపోతాయి, జనానికి దూరమయిపోతాయి. ఉపయోగించడంవల్ల అందువల్ల 'పునరుద్ధరణ'జరగాలి! డెబ్బయి ఏళ్లుగా ఈ పునరుద్ధరణ జరుగలేదు. భారతీయ భాషలు 'ఆంగ్ల పదజాలం'తో చిత్ర విచిత్రంగా సంకరం అయిపోయాయి. ఆంగ్ల భాషను మాత్రమే మనం అమిత స్వచ్ఛంగా పరిరక్షించుకుంటున్నాము. మాత్రమే భాషలు బతికి ఉంటాయి. ఆంగ్ల మాధ్యమ బోధనవల్ల తెలుగు, భారతీయ భాషలు నిరుపయోగం అయిపోతాయి. భాష మాధ్యమం, "మాతృభాష ద్వారా మాతృ జాతీయ సంస్కృతిని" రక్షించుకొని పెంపొందించుకోవడం లక్ష్యం!"– ఇదీ ఐక్యరాజ్యసమితి నిర్దేశిస్తున్న మాతృభాషా దినోత్సవ విధానం... మన దేశంలోని వివిధ ప్రాంతీయ మాతృభాషల ద్వారాను, ఈ అన్ని భాషలకు మాతృభాష అయిన సంస్కృత భాష ద్వారాను అనాదిగా ఒకే సంస్కృతి, ఒకే సంస్కారాల సమాహారం, ఒకే జాతీయ స్వభావం వికసించాయి. ఆంగ్ల భాష ద్వారాను ఇతర విదేశీయ భాషల ద్వారాను వికసిస్తున్నవి 'భారతీయమైనవి కావు.. అందువల్ల ఆంగ్ల భాషను ఒక భాషగా అభ్యసించవచ్చు కాని అది బోధనా మాధ్యమ భాష కారాదు. అందువల్ల భారతీయులు భారత జాతీయ స్వభావ నిబద్ధులుగా జీవించాలని భావిస్తున్న ప్రభుత్వ రాజకీయ నిర్వాహకులు విద్యాబోధనను ఇప్పుడైన ఆంగ్లమాధ్యమంనుంచి విముక్తం చేయాలి! భారతీయ భాషల మాధ్యమంగా మాత్రమే విద్యాబోధన జరగాలి. భారతీయులు బ్రిటన్ జాతీయ స్వభావ నిష్ఠులుగా జీవించాలని భావిస్తున్న ప్రభుత్వ రాజకీయ నిర్వాహకులు మాత్రమే ఆంగ్ల మాధ్యమ విద్యాబోధనను సమర్థించగలరు. భారతీయులు భారత జాతీయ భావనిష్ఠులు కారాదని, "బ్రిటన్ లేదా ఐరోపా లేదా అమెరికా జాతీయ భావ ప్రభావితులు కావాల"ని భావించడం దేశ వ్యతిరేకం, దేశద్రోహం...

వాతావరణ మార్పులతో ఆందోళన

కాలుష్యమే ప్రధాన సమస్య అన్న పర్యావరణవేత్తలు

ఆదిలాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): వాతావరణ మార్పులు ప్రజలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ ఏడాది నవంబర్ నెల చివరివారం కొనసాగుతున్నా చలి ప్రభావం మాత్రం కనపడడం లేదు. వారంరోజుల పాటు కొనసాగిన చలి తీవ్రత తర్వాత కనిపించడం లేదు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 16 నుంచి 17 డిగ్రీల మధ్య కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. క్రమంగా ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించి చలిప్రభావం తగ్గుముఖం పట్టగా ఎండల తీవ్రత పెరిగింది. వాతావరణం కాలుష్యం కారణంగా ఇలాంటి మార్పులు సంభవిస్తున్నాయని పర్యావరణ శాస్త్రవేత్తలు అంటున్నారు. పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే పొగతో పాటు ఇతర కాలుష్య పదార్థాలు ఇందుకు కారణమవుతున్నాయని వారు చెబుతున్నారు. జిల్లాలో గతంలో కంటే ప్రస్తుతం వాహనాలు వినియోగం సైతం పెరిగింది. పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల్లో సైతం పలు రకాల పరిశ్రమలున్నాయి. వీటిల్లో కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఫలితంగా రోజు, రోజుకు కాలుష్యం పెరుగుతుండంగా వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా చాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని పర్యావరణ నిపుణుల సూచిస్తున్నారు. జిల్లాలో ప్రతి శీతాకాలంలో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. రాష్ట్రంలో మిగితా జిల్లాల కంటే ఆదిలాబాద్ జిల్లాలో చలికాలం తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఏటా అక్టోబర్ నెలలో చలికాలం ప్రభావం సాధారణంగా ఉండగా నవంబర్, డిసెంబర్‌లో ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది మాత్రం జిల్లా వ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. చలికాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తోన్నా చలితీవ్రత అంతగా కనిపించడం లేదు. ఈ నెల మొదటివారంలో వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా చలితీవ్రత కనిపించింది. దీంతో ఈ ఏడాది జిల్లాలో చలికాలం ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందారు. జిల్లాలోని వాతావరణంలో మార్పుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల మొదటివారంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడం, తర్వాతా ఎండల ప్రభావం పెరగడంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతేడాది నవంబర్ చివరి వారంలో 13 నుంచి 14 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ ఏడాది రెండు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు సైతం ఒకటి నుంచి రెండు డిగ్రీ ల వరకు పెరిగాయి.

మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి

–ప్రజా చైతన్యానికి కదిలిన అధికారులు

ఖమ్మం,నవంబర్28(ఆర్ఎన్ఎ): ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే పారిశుధ్యం మెరుగుపడటం తో పాటు ప్రాణాంతక వ్యాధుల నుంచి బయటపడే అవకాశం ఉంటుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఇటీవల ఆయన అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. దీంతో జిల్లాను ఓడిఎఫ్‌గా మార్చేందుకు మండలాల వారిగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలు చేయని పక్షంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను నిలిపివేయడం జరుగుతుందని అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 12 వేలు ఇస్తోందన్నారు. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని మరుగుదొడ్లు నిర్మించుకొని 100 శాతం నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. దీనికి అధికారులు తమవంతుగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి సూచనల మేరకు అధికారులు రంగంలోకి దిగి గ్రామాల వారీగా ప్రచారంలో ముందున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లా అగ్రభాగాన ఉండాలని మంత్రి సూచించారు. ఆయా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని లబ్ధిదారులను గుర్తించి మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే గ్రామాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇలా ప్రతి గ్రామంలోనూ మరుగుదొడ్లు నిర్మించుకుంటే మండలం ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దబడుతుందని ఎంపీడీవోకు సూచించారు. లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకునే బాధ్యత సంబంధిత శాఖ అధికారులకు వివరించి జిల్లా మొదటిస్థానంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారలును మంత్రి ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకొని లబ్ధిదారులకు వీటిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.

మాతాశిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు

పేదలకు అండగా సర్కార్ వైద్యం

జనగామ,నవంబర్28(ఆర్ఎన్ఎ):ప్రభుత్వ దవాఖానలను కార్పొరేట్ దవాఖానల స్థాయికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య పరికరాలు, యంత్రాలను అందజేస్తోంది. వైద్యరంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లాకు ఒకటి చొప్పున మంజూరైన మాతా శిశు సంరక్షణ దవాఖానల నిర్మాణాలు పూర్తి చేసుకుని వైద్య సేవలు అందించేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా జనగామ ఆస్పత్రికి కూడా హంగులు సమకూరాయి. జిల్లాలో కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ దవాఖానను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వం మాతాశిశు సంరక్షణ దవాఖానను జనగామలో నిర్మించింది. ఇందులో జర్మనీ, జపాన్ దేశాల ఆసుపత్రుల్లో వినియోగించే అధునాతన యంత్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 50 గదులు ఉండగా, అందులో నాలుగు విశ్రాంతి గదులు, 150 పడకలు ఏర్పాటు చేశారు. బాలింతలు దుస్తులు ఉతుక్కోవడానికి వీలుగా వాషింగ్ మిషన్లను సమకూర్చారు. ప్రసవాలకు వచ్చేవారికి తక్కువ చార్జీతో గదులు అందుబాటులో ఉన్నాయి. మాతాశిశు సంరక్షణ కేంద్రం ప్రారంభమైన తర్వాత గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వారితో పాటు వచ్చే సంరక్షకుల కోసం రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇదిలావుంటే జిల్లా కేంద్రంలో మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ. 20కే కడుపు నిండా భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని ఆస్పత్రికి వచ్చే వారికి ఉపయుక్తంగా ఉండేలా నిర్వాహకులతో చర్చిస్తానని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తెలిపారు. పల్లెల నుంచి నిత్యం వివిధ అవసరాలకు జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల కోసం రూ. 20కే భోజనం అందించేందుకు ఈ కార్యక్రమంలో చేపట్టామని నిర్వాహకులు అన్నారు. మరో కేంద్రాన్ని నిత్యం రద్దీగా ఉండే తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ప్రారంభించారు.

పోడు రైతులను ఆదుకోవాలి

ఖమ్మం,నవంబర్28(ఆర్ఎన్ఎ): పోడు భూముల్లో సాగుచేసుకునే గిరిజనుల భూముల్లో అటవీశాఖ అధికారులు జామాయిల్ వేయడంతో తమకు ఆధారమైన ఆ భూములు కోల్పోతే జీవనాధారం ఉండదని రైతు సమన్వయ సమితి కన్వీనర్ పైడి వెంకటేశ్వరరావు అన్నీరు.పోడు భూములు సాగుచేసుకునేలా తమకు అవకాశం కల్పించాలని దమ్మపేట మండలం జగ్గారం, బాలరాజుగూడెం గ్రామాలకు చెందిన గిరిజనులు కోరారు. అటవీశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పోడు భూములు సాగుచేసుకునే విధంగా సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.

ట్రాఫిక్ కష్టాలను దూరం చేయని మెట్రో

హైదరాబాద్, నవంబర్28(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ ప్రజలు ఏళ్ల తరబడి కలలుగన్న మెట్రో రైలు కార్యరూపం దాల్చినా, ట్రాఫిక్ సమస్యలు తీరడం లేదు. ప్రమాదాలు సంఖ్యా తగ్గడం లేదు. అలాగే మెట్రోకు ఆదరణా తగ్గలేదు. మెట్రో ప్రయాణంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడుతుందని అనుకుంటే అంతకు మించి యధావిధిగా ట్రాఫిక్ కొనసాగుతోంది. ఆర్టీసీ సమ్మెతో బస్సుల సంఖ్య తగ్గినా ట్రాఫిక్ మాత్రం యధావిధిగా కనిపిస్తోంది. దీనికితోడు అధ్వాన్న రోడ్ల కారణంగా ప్రమాదాలు జరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. మెట్రోతో తాము ధీమాగా ఉన్నామని, గమ్యానికి సకాలంలో చేరుకోగలమన్న భరోసా కల్పించాలి. ఇరుకు రోడ్లు, అరకోటి దాటిన వాహనాలతో హైదరాబాద్ నగరంలో ప్రయాణం ఎంత నరకమో అందరికీ తెలిసిందే. అలాంటి వెతల నుంచి మెట్రోతో విముక్తి కలుగుతుందని రాజధాని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఏసీలో ప్రయాణం, కొన్ని నిమిషాల వ్యవధిలోనే అనుకున్న స్టేషన్‌కు చేరుకునే అవకాశం ఉండటంతో మెట్రో టిక్కెట్ ఎక్కువగా ఉందని ఎక్కువమంది భావించడం లేదు. మెట్రో ప్రయాణ సౌకర్యం ద్వారా ఇక జంటనగరాలల్లో కొంతయినా ట్రాఫిక్ సమస్య తీరుతుందని అంతా భావించారు. నగర రోడ్లపై బారులు తీరే వాహనాల రద్దీ తగ్గుతుందని అనుకున్నారు. ఇందుకు నగర ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్ఎంసి, ఆర్టీసీలు సమన్వయంగా పనిచేయాల్సి ఉన్నా అలాంటిదేమీ కానరావడంలేదు. మెట్రో మార్గం ద్వారా నగర పౌరులు, ఉద్యోగులు, సందర్శకులు తమ గమ్యాలకు చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటే తప్ప నగర రోడ్లకు విముక్తి రాదని గత రెండేళ్లుగా చూస్తే అర్థం అవుతోంది. సరైతన చర్యలు తీసుకుంటే తప్ప ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడదని తెలుస్తోంది. అసంపూర్తిగా ఉన్న మెట్రో మార్గాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ఇక నగరంలో రోడ్లను అభివృద్ధి చేసే పనిలో సర్కార్ పడాలి. అప్పుడే అంతర్జాతీయ నగరంగా పేరున్న హైదరాబాద్‌లో కష్టాలు గట్టెక్కగలవు. అప్పుడే కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, చెన్నైల్లో మాదిరిగానే హైదరాబాద్ లోనూ మెట్రో రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. అధికారుల సమన్వయానికి ఇది పరీక్షా సమయం. వారు తీసుకునే చర్యల వల్లనే వ్యక్తిగత కార్లు ఉన్నవారు సుఖంగా మెట్రోలో ప్రయాణించ గలరు. తెలుగు రాష్ట్రాల్లోనూ తొలి మెట్రో కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్ వచ్చేవారంతా మెట్రో ఎక్కటానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా యువత మెట్రో కోసం ఉవ్విళ్లూరుతోంది. రాష్ట్ర ప్రజలందరూ మెట్రోలో ప్రయాణానికి ఉత్సుకతు చూపుతున్నారు. ఎప్పుడెప్పుడు ఇందులో ప్రయాణిద్దామా అని చూస్తున్నారు. మెట్రో కారిడార్‌లోనే హైటెక్ సిటీకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఈ మార్గంలో ఎక్కడినుంచి దిగినా అందుబాటు లోకి ప్రజారవాణ వ్యవస్థ అందుబాటులోకి రావాలి. మెట్రోలో అనౌన్స్‌మెంట్‌తోపాటు కోచ్‌ల్లో ఉండే టీవీ మానిటర్లలో రాబోయే స్టేషన సమాచారం కొన్ని నిముషాల ముందే వస్తుంది. దీనివల్ల ప్రయాణికులు దిగే స్టేషన్ విషయంలో గందరగోళపడక్కర్లేదు. కొన్ని నెలల పాటు 15 నిమిషాలకు ఒక రైలు నడపబోతున్నట్లు ప్రకటించారు. పట్టాలు, ఇతరత్రా వ్యవస్థలను పరీక్షించి, రద్దీ కూడా పెరిగితే సర్వీసుల సంఖ్య పెంచుతామని చెబుతున్నారు. మొత్తంగా రాజధాని వాసుల దశాబ్దకాల కల సాకారమై పట్టాలమీద మెట్రో రైలు పరుగు తీస్తోంది. నగర జనాభా కోటికి, ప్రైవేటు వ్యక్తిగత వాహనాలు దాదాపు అరకోటికి చేరి అనునిత్యం ట్రాఫిక్ కష్టాలతో అలమటిస్తున్న నగర వాసులకు మెట్రో ఓ అవకాశంగా భావించాలి. ప్రజలు మెట్రోలో ప్రయాణించాలన్న కాంక్ష పెరిగితే, అందుకు తగ్గట్లుగా ఉంటే తప్పకుండా నగరరోడ్లపై కార్ల రద్దీ తగ్గగలదు. అభివృద్ధి చెందిన దేశాల సాంకేతికత, నిర్వహణ నైపుణ్యాలు, అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో, దాదాపు 15 లక్షలమందికి రవాణా సేవలందించే విస్తృత ఏర్పాట్లతో హైదరాబాద్ మెట్రో పూర్తి కావడంతో నగర ట్రాఫిక్ జంఝాటానకి పీడ్కోలు పలకవచ్చు. ట్రాఫిక్ కష్టాలు తీర్చే మెట్రో కోసం ఏళ్లతరబడి రహదారి వెతల్ని రాజధాని ప్రజల భరించారు. మెట్రో రైలు రాకతో ప్రయాణ వసతి మెరుగుపడటమే కాకుండా నగరవాసుల జీవన సంస్కృతీ మారుతున్నట్లు దిల్లీ అనుభవాలు చాటు తున్నాయి. ఉద్యోగుల సమయపాలన మెరుగుపడి ఉత్పాదకత పెరగడం మొదలు, వ్యక్తిగత వాహన వినియోగం క్రమేణా తగ్గడం, ఆ మేరకు కాలుష్యం, రోడ్డు ప్రమాదాలు అదుపులోకి రావడం వంటివి అనుభవంలోకి రానున్నాయి. హైదరాబాద్ మెట్రో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రయాణ కష్టాలు తగ్గవచ్చు. హైదరాబాద్ మెట్రో పూర్తిస్థాయిలో విజయవంతం కావాలంటే, పార్కింగ్ వసతులపై దృష్టి సారించాల్సి ఉంది. అలాగే మెట్రో దిగగానే అనువైన ప్రాంతానికి చేరుకునేలా ప్రజా రవాణా కూడా సిద్ధం చేయాలి. అప్పుడే నగరజీవికి ఉపశమనం కలుగగలదు. అలాగే నగర రోడ్లను బాగు చేయడంతో పాటు వ్యక్తిగత వాహనాలు వినియోగించకుండా చూడాలి. దీంతో కాలుష్యం కూడా తగ్గగలదు. పూర్తి స్థాయిలో మెట్రో వినియోగంలోకి వచ్చేలా చూడడంతో పాటు, నగరంలో ట్రాఫిక్ చిక్కులు తొలగించే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. అప్పుడే నగర జీవులు ఎక్కడి నుంచి ఎక్కడికైనా సులువుగా వెళ్లి రాగలరు. రోడ్లపై గంటల తరబడి వాహన రద్దీల్లో వేచిచూసే దుర్భర పరిస్థితుల నుంచి బయట పడగలరు.

శివారు గ్రామాలకు ఇక మహర్దశ

యాదాద్రితో కలసి అభివృద్ధి చెందే అవకాశం
రియల్ బూమ్‌తో భూముల ధరలకు రెక్కలు
ఔటర్ రింగ్‌రిడ్డుతో మారనున్న దశ

యాదాద్రిభువనగిరి,నవంబర్28 (ఆంఎన్ఎ): యాదగిరిగుట్ట పట్టణం భవిష్యత్‌లో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయి. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న యాదగిరిగుట్ట పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో యాదాద్రి అభివృద్ధి వేగిరం కానుంది. యాదగిరిగుట్ట గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నగరం విస్తరించనుంది. ఆలయ అభివృద్ధితో ఇప్పటికే భూముల ధరలు రెక్కలు వస్తున్నాయి. యాదాద్రి చుట్టూ ఏడు కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం యాదాద్రి అభివృద్ధికి మరింత దోహదపడనుంది. యాదాద్రి అభివృద్ధికి రూ.1900 కోట్లు ఖర్చు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. యాదాద్రి ఆలయంతో పాటు పోలీసు, విద్యుత్, తాగునీరు సౌకర్యాలపై దృష్టి సారించిన ముఖ్యమంత్రి భక్తుల సంఖ్య రాను రాను అధికమవుతున్న విషయాన్ని గమనించి రవాణా సౌకర్యాలను మెరుగు పర్చాలని నిర్ణయించారు. యాదగిరిగుట్టను మున్సిపాలిటీగా మార్చాలని ఆదేశించడంతో పాటు టెంపుల్ సిటీ చుట్టూ రూ.143 కోట్లతో ఔటర్‌రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం సర్వాంగ సుందరంగా తయారుకానుంది.దీంతో వైటీడీఏ పరిధిలోని దాతార్‌పల్లి, మల్లాపూర్, యాదగిరిపల్లి, గుండ్లపల్లి, సైదాపురం, రాయగిరి గ్రామాలు రూపురేఖలు మారనున్నాయి. యాదాద్రి చుట్టుపక్కల రియల్ వ్యాపారం జోరందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు సీఎం నిర్ణయాలపై స్థానికంగా హర్షం వ్యక్తమవుతున్నది. యాదాద్రి ఆలయం మానవ నిర్మిత మహాద్భుత క్షేత్రం కానున్న నేపథ్యంలో మున్సిపాలిటీ నిర్ణయం కూడా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోనున్నది. ఇటీవల సిఎం కెసిఆర్ యాదాద్రి పర్యటన తరవాత అధికారుల పర్యవేక్షణ పెరిగింది. యాదా చైర్మన్ కిషన్ రావు అధికారులతో సమీక్షించి దేవాలయ పనులు త్వరగా వేంగా జరిగేలా చూస్తున్నారు.

మూడేళ్ల క్రితం 2014 అక్టోబర్ 17న యాదాద్రిలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి హోదాలో ప్రకటించిన అంశాలతో పాటు అనేక కొత్త విషయాలను తెరపైకి తీసుకువస్తూ యాదాద్రి ఆలయంతో పాటు యాదగిరిగుట్ట పట్టణానికి అభివృద్ధి ప్రదాతగా మారారు. ప్రకటనలు వెలువడడం, ప్రణాళికలు తయారు కావడం, వాటి అమలు సమయసారణి ప్రకారం చేపడుతూ ప్రతిపక్షాల పార్టీల నాయకులు కూడా ఆశ్చర్య పోయేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. తాజాగా యాదగిరి గుట్టను మున్సిపాలిటీగా ప్రకటించడంతో అభివృద్ధి శరవేగం కానుంది. సీఎం కేసీఆర్ దార్శనికత వల్ల యాదగిరిగుట్ట అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నది. యాదాద్రిని తిరుమలకు ధీటుగా అభివృద్ధి చేస్తానని మూడేండ్ల క్రితం ప్రకటించిన సీఎం కేసీఆర్ ఆ మేరకు అన్ని హంగులు సమకూర్చడానికి తనదైన శైలీలో కార్యాచరణ ప్రకటించి అమలు చేస్తున్నారు. యాదగిరిగుట్టకు ఎటూ ఏడు కిలోమీటర్ల దూరంలో వైటీడీఏ పరిధిలో టెంపుల్‌సిటీ చుట్టూ ఆరు లైన్ల రింగురోడ్డు నిర్మాణానికి రూ.143 కోట్లు మంజూరు చేయడం అత్యంత ముఖ్యమైన పరిణామం. రాయగిరి, తుర్కపల్లి, వంగపల్లి, రాజాపేట, కీసర తదితర ప్రాంతాల నుంచి యాదాద్రికి వచ్చే ఏడు రహదారులను డబుల్ రోడ్లుగా విస్తరించాలని సీఎం నిర్ణయించడంతో ఈ ప్రాంతాలకు వెళ్లే రహదారుల ద్వారా మహర్దశ రానుంది. రాయగిరి నుంచి యాదగిరిగుట్టకు వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న సమాంతరంగా వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ఎంతో మేలు కలుగుతుంది. వంగపల్లి నుంచి యాదగిరిగుట్టకు వచ్చే మార్గాన్ని కూడా డబుల్ రోడ్డుగా మార్చడం వల్ల వరంగల్– హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి వచ్చే వాహనాలు అత్యంత సులువుగా యాదాద్రి చేరుకునే అవకాశం కలుగుతుంది. టెంపుల్‌సిటీ చుట్టూ ఏడు జంక్షన్లు ఏర్పాటు చేయడం ద్వారా గుట్ట పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కలుగుతుంది. యాదగిరిగుట్ట టెంపుల్‌సిటీ చుట్టూ ఔటర్ రింగురోడ్డు నిర్మాణంతో శివారు గ్రామాల రూపురేఖలు మార నున్నాయి. వైటీడీఏ పరిధిలోని దాతార్‌పల్లి, మల్లాపూర్, యాదగిరిపల్లి, గుండ్లపల్లి, సైదాపురం, రాయగిరి గ్రామాల చుట్టు పక్కల కొత్త కాలనీలు రానున్నాయి. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల కోసం నలు దిక్కులా నిర్మాణాలు చేపడుతుండటంతో పట్టణం విస్తరించనుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల పట్టణం అభివృద్ధి చెందడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మరొవైపు రియల్ ఎస్టేట్ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. యాదాద్రిలో భారీగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. ప్రస్తుతం యాదగిరిగుట్ట పట్టణానికి వ్యాపార వాణిజ్యంతో పాటు ప్రధానంగా ఒకే ఒక్క మెయిన్ రోడ్డు ఉంది. ఇక తూర్పున గోశాల వద్ద భారీ నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధమవుతుండటంతో అభివృద్ధికి బీజాలు పడనున్నాయి. వంగపల్లి నుంచి వచ్చే నాలుగులైన్ల రహదారి జంక్షన్ కూడా ఇక్కడే రానుంది. దాంతో పట్టణానికి మరో పెద్ద వాణిజ్య కూడలి యాదగిరిపల్లి నుంచి వైకుంఠద్వారం వరకు అభివృద్ధి చెందనుంది. అత్యాధునిక సౌకర్యాలు, వసతులతో బస్‌స్టేషన్, డిపో నిర్మాణం కానుండటంతో యాదగిరిపల్లి దశ తిరుగనుంది. యాదగిరిపల్లి జంగాల కాలనీ వెనకవైపు అభివృద

మోదీ, షా బండారం బయటపడింది

■ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు నిస్సిగ్గుగా వ్యవహరించారు
■ బీజేపీ కుతంత్రాలను సమిష్టిగా తిప్పికొడతాం
- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ

న్యూఢిల్లీ, నవంబర్28(ఆర్ఎన్ఎ) : మహారాష్ట్రలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు బీజేపీ నిస్సిగ్గుగా వ్యవహరించిందని, మూడుపార్టీల కూటమి అధికారంలోకి రాకుండా అన్నివిధాలా కుట్రలు పన్నిందని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ విమర్శించారు. పార్లమెంటు హౌస్‌లో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోష్యారి సైతం నిందార్హమైన రీతిలో వ్యవహరించారని ఆరోపించారు. ప్రధాని, హోం మంత్రి ఆదేశాల ప్రకారమే ఆయన (కోష్యారి) వ్యవహరించారనడంలో సందేహమే లేదన్నారు. ఎన్నికల ముందు పొత్తును బీజేపీ కేవలం దురహంకారం, మితిమీరిన విశ్వాసంతోనే నిలబెట్టుకోలేదు. పైగా, మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా అన్ని విధాలా అడ్డుకనే ప్రయత్నం చేశారు.

అయితే మనం సుప్రీంకోర్టుకు వెళ్లడంతో, మోదీ-షా బండారం బయటపడిందని సోనియా అన్నారు. నేను కచ్చితంగా హామీ ఇస్తున్నానని, బీజేపీ కుతంత్రాలను మూడు పార్టీలు సమిష్టిగా తిప్పికొడతాయని సోనియా అన్నారు.

దేశంలో రైతులు, వ్యాపారులతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయిందని సోనియా ఆవేదన వ్యక్తంచేశారు. ఎగుమతులు తగ్గిపోయాయని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి ఇల్లు గడవడమే సంక్లిష్టంగా మారుతోందని, ఈ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి బదులు మోదీ-షా ప్రభుత్వం అంకెల గారడీ చేస్తోందని సోనియాగాంధీ తప్పుపట్టారు. ప్రభుత్వరంగ సంస్థలను తమకు అనుకూలంగా ఉండే కొందరు వాణిజ్యవేత్తలకు అమ్మేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆయా సంస్థల్లో పనిచేసే వేలాది మంది కార్మికుల బతుకులు ఏమి కావాలని ఆమె నిలదీశారు. బ్యాంకుల్లో దాచుకున్న డిపాజిట్లు ఏమైపోతాయోనని వేతనజీవులు, సాధారణ కుటుంబాలకు చెందిన ప్రజలు బిక్కుబిక్కమంటూ కాలం గడుతున్నారని అన్నారు.

దేశంలో ఆర్థిక మందగమనం సాగుతుంది

- గత ఏడేళ్లతో పోలిస్తే జీడీపీ 5శాతానికి పడిపోయింది
- పేద, ధనిక వర్గాల మధ్య భారీ తేడా ఉంది
- రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ ఆనంద్ శర్మ

న్యూఢిల్లీ, నవంబర్28(ఆర్ఎన్ఎ) : దేశంలో ఆర్థిక మందగమనం సాగుతుందని, పేద, ధనిక వర్గాల మధ్య భారీ తేడా ఉందని కాంగ్రెస్ ఎంపీ ఆనంద్ శర్మ అన్నారు. బుధవారం రాజ్యసభలో దేశ ఆర్థిక స్థితిపై చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా ఆనంద్ శర్మ మాట్లాడారు. దేశంలో పేద, ధనిక వర్గాల మధ్య భారీ తేడా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆ తేడా చాలా భయానకంగా మారినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం ఇండియాలోనే ఉందన్నారు. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోందన్నారు. గత ఏడేళ్లతో పోలిస్తే.. జీడీపీ 5శాతానికి పడిపోయిందన్నారు. ఆటో, టెక్స్‌టైల్ రంగంలో సుమారు 25 లక్షల ఉద్యోగాలు కోల్పోయారన్నారు. నిరుద్యోగం 8శాతం ఉందన్నారు. జాతీయ పెట్టుబడులు తగ్గాయని ఆనంద్ శర్మ అన్నారు. పరిశ్రమలు ఉత్పత్తి చేయడంలేదని, దానికి అనుగుణంగా ప్రభుత్వం కూడా ఖర్చు చేయడంలేదన్నారు. ప్రైవేటు రంగం వద్ద కావాల్సినంత పెట్టుబడి లేదన్నారు. నోట్ల రద్దు చర్యను శర్మ తీవ్రంగా ఖండించారు. హడావుడిగా 2016లో నోట్ల రద్దు చర్యను చేపట్టారన్నారు. జీడీపీలో 40శాతం వచ్చే అసంఘటిత రంగం దెబ్బతిన్నదన్నారు. 90శాతం మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. పరిశ్రమల నష్టాలకు నోట్ల రద్దే కారణమన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ బాగాలేదని, కానీ ప్రభుత్వం దీన్ని అంగీకరించడం లేదన్నారు. దివాళా నుంచి గట్టెక్కేందుకు పెద్ద కంపెనీలకు రుణ సహాయం చేస్తే, ఆ కంపెనీలు డబ్బును పెట్టుబడులకు వాడుకుంటున్నాయన్నారు. లాభాల బాటలో ఉన్న పీఎస్‌యూలను అమ్మేస్తున్నారన్నారు. కొన్నేళ్ల పాటు స్థిరంగా 9శాతం అభివృద్ధి సాధిస్తేనే.. దేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ల డాలర్లుగా మారుతుందని శర్మ తెలిపారు.

అయోధ్య తీర్పుపై.. మళ్లీ సుప్రీంకు ఏఐఎంపీఎల్‌బీ

- డిసెంబర్ మొదటివారంలో రివ్యూపిటిషన్ దాఖలకు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్28(ఆర్ఎన్ఎ) : బాబ్రీ మసీదు- రామ జన్మభూమి కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయనున్నట్టు ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపీఎల్‌బీ) ప్రకటించింది. రాజ్యాంగం తమకు కల్పించిన హక్కును వినియోగించుకుంటూ వచ్చే నెల మొదటి వారంలో రివ్యూ పిటిషన్ దాఖలు చేయనున్నట్టు ఏఐఎంపీఎల్‌బీ బుధవారం వెల్లడించింది. కాగా రివ్యూ కోరకూడదంటూ సున్నీ వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయం వల్ల తమ కేసుకు చట్టపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. కాగా సుప్రీంకోర్టు తీర్పుపై తాము రివ్యూకి వెళ్లబోమంటూ మంగళవారం ఉత్తర ప్రదేశ్ సున్నీ వక్ఫ్ బోర్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే మసీదు నిర్మాణం కోసం సుప్రీంకోర్టు కేటాయించిన ఐదు ఎకరాలు స్వీకరించాలా లేదా అన్న దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. బాబ్రీ మసీదు- రామ జన్మభూమి వివాదం కేసులో సుప్రీంకోర్టు ఈ నెల 9న తుది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వివాదాస్పద 2.77 ఎకరాల భూమి మొత్తాన్ని రామ్ లల్లాకి అప్పగించాలనీ... మసీదు నిర్మాణం కోసం అయోధ్యలో 5 ఎకరాల భూమి కేటాయించాలని సుప్రీం ఆదేశించింది.

బాలాకోట్‌లో ఉగ్రశిబిరాలకు పాక్ యత్నం

- సరిహద్దులు కాపాడేందుకు సైనిక బలగాలు సంసిద్ధం
- రాజ్యసభలో వెల్లడించిన కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, నవంబర్28(ఆర్ఎన్ఎ) : సరిహద్దులను కాపాడేందుకు భారత సైనిక బలగాలు సంసిద్ధంగా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అహ్మద్ పటేల్ అడిగిన ప్రశ్నకు కేంద్రహోం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి బుధవారం సమాధానం చెప్పారు.

బాలాకోట్‌లో భారత వైమానిక దళం నేలమట్టం చేసిన ఉగ్ర శిబిరాలను తిరిగి ప్రారంభించేందుకు పాక్ ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని, సరిహద్దులను కాపాడేందుకు సైనిక బలగాలు సంసిద్ధంగా ఉన్నాయని అన్నారు. దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా అనేక మంది ముష్కరుల్ని భారత సైనికులు మట్టుబెట్టారని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. ఏడాది నవంబర్ 17వరకు చూస్తే.. జమ్మూకశ్మీర్‌లో 594 ఉగ్రదాడులు జరిగినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఘటనల్లో 79 మంది భద్రతా సిబ్బందితో పాటు 37 మంది సామాన్య పౌరులూ ప్రాణాలు కోల్పోయారన్నారు. గతేడాదిలో 614 ఘటనలు జరగ్గా.. 91 మంది సైనికులు, 39 మంది సామాన్య పౌరులు ప్రాణాలొదిలారని వివరించారు. అక్టోబర్ 2019నాటికి దేశ సరిహద్దుల ద్వారా 171 చొరబాట్లు జరిగాయనీ.. 2018లో అయితే, 328 చొరబాట్లు జరిగినట్టు తెలిపారు. అలాగే, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ లోయలో చెలరేగిన హింసాత్మక ఘటనల్ని నియంత్రించడంలో భాగంగా పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది జరిపిన కాల్పుల్లో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్నారు. 197 మందికి మాత్రం గాయాలైనట్టు తెలిపారు. ఇదే సమయంలో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో మాత్రం ముగ్గురు సైనికులు, 17 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. అలాగే, ఈ ఘటనల్లో 129 మందికి గాయాలయ్యాయన్నారు. జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు, సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ వివరాలను వెల్లడించారు.

అవినీతి అధికారులకు కేంద్రం షాక్

-ఇద్దరు ఎపి అధికారులకు నిర్బంధ పదవీవిరమణ

న్యూఢిల్లీ,నవంబర్28(ఆర్ఎన్ఎ): అవినీతి, అక్రమాలకు పాల్పడిన విశాఖ, రాజమండ్రి ఐటీఓలతోపాటు 85 మంది ఆదాయపుపన్ను శాఖ అధికారులకు కేంద్రం షాక్ ఇచ్చింది. అవినీతికి పాల్పడిన ఇద్దరు ఏపీ ఆదాయపుపన్ను శాఖ అధికారులకు నిర్బంధ పదవీ విరమణ చేయిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. ÷రాజమండ్రి ఆదాయపన్ను శాఖ అధికారిగా పనిచేస్తున్న ఓ మహిళా అధికారిని సీబీఐ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయగా ఆమె వద్ద రూ.1.50 లక్షల లంచం డబ్బు లభించింది. విశాఖపట్టణానికి చెందిన మరో ఐటీఓ అధికారి వద్ద రూ.75 వేల లంచం సొమ్ము దొరికింది. దీంతో వారిపై సీబీఐ కేసులు నమోదు చేసింది. ÷రాజమండ్రి, విశాఖ ఐటీఓలతో పాటు 21 మంది ఆదాయపు పన్నుశాఖ అధికారులను నిర్బంధ పదవీవిరమణ చేయిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ యేడాది ఐదు విడతలుగా 85 మంది ఆదాయపు పన్నుశాఖ అవినీతి అధికారులపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ వేటు వేసింది. ఇందులో 64 మంది సెంట్రల్ బోర్డు, కస్టమ్స్, సీబీడీటీ స్థాయి ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. ఆదాయపు పన్ను శాఖలో అవినీతి అధికారులపై వేటు వేసేందుకే వారితో నిర్బంధ పదవీ విరమణ చేయించామని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరించాల్సిందే: మంత్రి

న్యూఢిల్లీ,నవంబర్28(ఆర్ఎన్ఎ): ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరించకపోతే.. మరి దాన్ని నడిపేందుకు ఎక్కడి నుంచి డబ్బులు వస్తాయని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి ప్రశ్నించారు. ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ అంశంపై మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎయిర్ ఇండియా మనకు అతిపెద్ద ఆస్తి అని అన్నారు. ఒకవేళ ఎయిర్ ఇండియాను అమ్మాలనుకుంటే, వేలంలో కొనేవాళ్లు వస్తారన్నారు. ప్రభుత్వ సంపదను అమ్మకూడదని ఒక ఐడియాలజీ ఫిక్స్ చేసుకుంటే మాత్రం దాన్ని నడపడం వీలుకాదన్నారు. ఇక లోక్‌సభలో శచాలయాల అంశం గురించి కూడా మంత్రి మాట్లాడారు. 60 లక్షల శౌచాలయాలు నిర్మించాలని టార్గెట్ పెట్టుకున్నట్లు మంత్రి హర్‌దీప్ చెప్పారు. కానీ టార్గెట్ కన్నా ఎక్కువే, అంటే సుమారు 67 లక్షల టాయిలెట్లు నిర్మించినట్లు తెలిపారు.

మొక్కలు నాటితే తప్ప ఆక్సిజన్ పొందలేం

-ఎంపి సంతోష్ కుమార్ ట్వీట్

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): ఢిల్లీలో నెలకొన్న వాతావరణ పరిస్థితులపై టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ఒకప్పుడు నీళ్లు అమ్మినప్పుడు నవ్వుకున్నాం. ఇప్పుడేమో గాలిని అమ్ముతున్నారు.. ఇది కఠినమైన వాస్తవం. ఏ విషయంలో కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదు. ఢిల్లీలో ఆక్సిజన్ బార్లు తెరుచుకున్నాయి. ఢిల్లీ ప్రజలు స్వచ్ఛమైన గాలి కోసం 15 నిమిషాలకు రూ. 299 చెల్లిస్తున్నారు. ఇప్పుడు మొక్కలు నాటడంపై మేల్కొనకపోతే.. భవిష్యత్‌లో ఆక్సిజన్ కొనే పరిస్థితి తప్పక ఏర్పడుతుంది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఫ్రీగా ఆక్సిజన్ పొందండి అని ఎంపీ సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.

ఆగివున్న బస్సును ఢీకొన్న మరో బస్సు

తాత్కాలిక డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): నగరంలోని మలక్‌పేట్ మెయిన్ రోడ్‌లో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సును మరో ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో ఎవరికీ ఏం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తాత్కాలిక డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన బస్సును డ్రైవర్ కంట్రోల్ చేయలేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో ఎవరికీ ఏం కానప్పటికీ ఒక బస్సు వెనుకవైపు, మరో బస్సు ముందుభాగం తీవ్రంగా దెబ్బతింది. కాగా, ప్రమాదం కారణంగా రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జాం అయింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నల్లగొండ జిల్లా కోదాడ మండలంమునగాల పెద్దచెరువుకు కాళేశ్వరం నీరు చేరడంపై పరిశీలించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి.

సూర్యాపేటకు పూర్తిస్థాయిలో కాళేశ్వరం జలాలు

-సిఎం కేసీఆర్ కృషి ఫలించిందన్న మంత్రి

సూర్యాపేట,నవంబర్29(ఆర్ఎన్ఎ): చివరి ఎకరా వరకు కాళేశ్వరం నీళ్లు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం ఇప్పుడిప్పుడే నెరవేరుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. అహోరాత్రులు శ్రమించి ఇంజినీరింగ్ పాత్రలో నిర్మించిన కాళేశ్వరం జలాల ఫలాలు రైతులకు అందడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కండ్లలో అంతులేని ఆనందం కనిపిస్తోందని ఆయన చెప్పారు. మినిట్ టు మినిట్ సూర్యపేట జిల్లాకు కాళేశ్వరం నుండి పారుతున్న గోదావరి జలాలు ఎక్కడి దాకా చేరాయి అంటూ చేస్తున్న వాకబులే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. బుధవారం ఉదయం సూర్యపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని మునగాల మండలం మాదారం పెద్దచెరువులో నీటినిలువలను ఆయన స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి పరిశీలించారు. సూర్యపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని నడిగూడెం వరకు కాళేశ్వరం జలాలు చేరే రోజు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటి నుండి వెనుక బాటుకు గురైన సూర్యపేట జిల్లా రైతాంగంలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతర తపన అని మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా కార్యక్రమాలు

-కాల్వ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు

నిర్మల్,నవంబర్27(ఆర్ఎన్ఎ): రైతులు బాగుపడాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు రైతుల కోసం అమలు చేస్తున్నారన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటేనన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, నాణ్యమైన ఎరువులు సకాలంలో అందిస్తున్నమని తెలిపారు. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి నియమించి రైతులకు సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు.

మార్చి 31లోగా వరి పంటలు కోసే విధంగా రైతులు సకాలంలో తూకం, వరి నార్ల వేసుకోవాలని సూచించారు. ఇదిలావుంటే గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని జేసీ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన ధాన్యాన్ని మొదట కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. ధాన్యంలో వరి తుక్కు ఉంటే.. తొలగించి శుభ్రం చేయాలని రైతులకు సూచించారు. ధాన్యం జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని జేసీ సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో వంద గ్రాములు ఎక్కువ తూకం చేసినా.. సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యంలో తేమశాతం 17 శాతం కన్నా తక్కువగా ఉంటే కొనుగోలు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సన్నరకం ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆయన తెలిపారు. ప్రతి కౌంటర్‌లో రైతులకు కావాల్సిన టెంటు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.

దేశానికి రెండో రాజధాని ప్రతిపాదనేదీ లేదు

-స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,నవంబర్27(ఆర్ఎన్ఎ): దేశానికి రెండో రాజధాని ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర హోం శాఖ పార్లమెంటు వేదికగా... లిఖితపూర్వకంగా క్లారిటీ ఇచ్చింది. రెండోరాజధానిపై రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశం మొత్తంగా అన్ని రాష్ట్రాల భౌగోళిక, వాతావరణ, ప్రకృతి సమతుల్యతలను పరిశీలిస్తే... హైదరాబాద్ రెండో రాజధానిగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసుకోవచ్చునని కొందరు విశ్లేషించారు. అయితే, దీనికి తాజాగా కేంద్రం మరోమారు చెక్ పెట్టింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. అక్కడి పరిస్థితులను చూస్తుంటే.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోరుకున్నట్లుగా హైదరాబాద్ దేశానికి రెండో రాజధాని కావడం ఖాయమని అంతా ఊహించారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు. రం హైదరాబాద్‌లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. కాలుష్యం బదులు బాంబులు వేసి చంపేయండి అని సాక్షాత్తు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించే అంత దారుణమైన స్థితిగతులను రాజధాని ఢిల్లీ కలిగి ఉన్న నేపథ్యంలో..రెండో రాజధాని అంశం తెరమీదకు వచ్చింది. కీలక అంశాలైన నగర విస్తీర్ణం, పర్యావరణం,రోడ్లు, అక్షరాస్యత, తలసరి ఆదాయం, జన సాంద్రత, ప్రభుత్వ భవంతులు, పరిశ్రమలు, జీవనోపాది, భాషా సంస్కృతులు తదితర అంశాల్లో మిగతా ప్రాంతాలతో పోలిస్తే... హైదరాబాద్ టాప్‌లో ఉంది. భౌగోళికంగా ఎలాంటి ముప్పు లేకపోవడమే కాకుండా... జలమార్గంలేని హైదరాబాద్ రాజధానిగా అన్ని రకాలుగా సురక్షితంగా ఉంటుందని కేంద్ర పెద్దలు అంచనా వేసుకున్నట్టు ప్రచారం జరిగింది. రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం రెండో రాజధానిగా హైదరాబాద్‌ను ఎంపిక చేయవచ్చని పలువురు భావించారు. అయితే, ఈ ప్రచారంపై ఇప్పటికే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. హైదరాబాద్ నగరాన్ని దేశ రెండో రాజధానిగా చేయాలన్న ప్రతిపాదనేదీ తమ మంత్రిత్వశాఖలో లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని కేంద్రం యోచిస్తున్నట్లు వస్తున్న ప్రచారంపై ఆయన ఈ మేరకు స్పందించినప్పటికీ...తాజాగా రాజ్యసభ సమావేశాల్లో భాగంగా ఈ సందేహాన్ని తిరిగి వ్యక్తం చేశారు. దక్షిణ భారత్‌లో దేశానికి రెండో రాజధాని అవసరమని ప్రభుత్వం భావిస్తుందా అని ప్రశ్నించారు. దీంతో హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సంబంధిత ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇస్తూ దేశానికి రెండో రాజధాని ప్రతిపాదన ఏదీ లేదని తేల్చిచెప్పారు.

టైరు పేలడంతో అదుపుతప్పిన బస్సు

పెద్దపల్లి,నవంబర్28(ఆర్ఎన్ఎ): పెద్దపల్లి జిల్లాలో బుధవారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సుకు తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ముత్తారం మండలం ఖమ్మంపల్లి -అడవిశ్రీరాంపూర్ సమీపంలో బుధవారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కింద పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. మంథని నుండి ముత్తారం మండలంలోని పలు గ్రామాల విద్యార్థులను దర్యాపూర్ మోడల్ స్కూల్‌కు తీసుకువెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సింగిల్ రోడ్డు కావడంతో డ్రైవర్ అజాగ్రత్త వల్ల బస్సు రోడ్ కిందికి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 60 మంది విద్యార్థులతోపాటు పది మంది ప్రయాణికులు మొత్తం 70 మంది ఉన్నారు. బస్సు పొలాల్లోకి దూసుకెళ్లి ఆగిపోవడంతో పలువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తృటిలో ప్రమాదం తప్పినప్పటికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడ నుంచి పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఐటీ శాఖకు నయీం ఆస్తుల కేసు

■ వివరాలివ్వాలని పోలీస్‌శాఖను కోరిన ఐటీ అధికారులు
■ నయీం భార్య హసీనాను విచారణ
■ నయీమ్ ఆస్తుల విలువ 2 వేల కోట్లు
- వివరాలు వెల్లడించిన సిట్ అధికారులు

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): గ్యాంగ్ స్టర్ నయీమ్ కేసు కీలక మలుపు తీసుకుంది. ఇతనికి సంబంధించిన ఆస్తుల కేసు ఐటీ శాఖకు చేరింది. ఆస్తుల వివరాలు ఇవ్వాలని పోలీసును ఐటీ శాఖ అధికారులు కోరారు. నయీమ్ భార్య హసీనా బేగంను ఐటీ అధికారులు విచారించారు. బుధవారం జరిగిన ఈ విచారణలో హసీనా ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం వెల్లడించినట్లు తెలుస్తోంది. టైలరింగ్ ద్వారా ఆస్తులు సంపాదించినట్లు చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా హసీనా స్టేట్ మెంట్ రికార్డు చేశారు ఐటీ శాఖ అధికారులు. నయీం ఎన్ కౌంటర్ అనంతరం వేల కోట్ల రూపాయల ఆస్తులున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎన్ని ప్రాపర్టీలు సీజ్ చేశారనే దానిపై ఐటీ ఆరా తీస్తోంది. గత రెండు రోజులుగా హసీనాను విచారిస్తోంది. కొంతకాలంగా టైలరింగ్ చేస్తున్నట్లు, బట్టల వ్యాపారం ద్వారా ఆస్తులు సంపాదించినట్లు విచారణలో హసినా వెల్లడించినట్లు సమాచారం. మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ వద్దనున్న మిలినియం టౌన్ షిప్‌లో తలదాచుకున్న నయీమ్ పోలీసుల ఎన్ కౌంటర్‌లో హతమైన సంగతి తెలిసిందే. 2016 ఆగస్టు 08వ తేదీన ఈ ఘటన చోటు చేసుకుంది. అనంతరం అతడికి సంబంధించిన ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో సోదాలు చేయగా..పెద్ద ఎత్తున ఆస్తిపత్రాలు లభ్యమయ్యాయి. గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ కేసును సిట్ అధికారులు దర్యాప్తు చేయడం ప్రారంభించారు. చాలా మందిని బెదిరించి భూ కబ్జాలకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. కనిపించిన స్థలాన్ని కబ్జా చేయడం..లేదంటే కడతేర్చడం వంటివి నయీమ్ చేసేవాడని దర్యాప్తులో తేలింది. ఎవరూ ఊహించనన్నీ ఆస్తులు కూడబెట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. బాధితులు ఒక్కసారిగా బయటకు వచ్చారు. దాదాపు 293 కేసులు నమోదైనట్లు టాక్. తాజాగా ఐటీ అధికారుల విచారణలో ఎన్ని ఆస్తులున్నాయో లెక్కతేలనుంది. కొంతకాలంగా టైలరింగ్ చేస్తున్నట్లు, బట్టల వ్యాపారం ద్వారా ఆస్తులు సంపాదించినట్లు విచారణలో హసినా వెల్లడించినట్లు సమాచారం.

నయీమ్ ఆస్తుల విలువ 2 వేల కోట్లు - సిట్

గ్యాంగ్ స్టర్ నయీమ్ ఆస్తుల విలువ ఎంతో గుర్తించింది సిట్. రూ. 2వేల కోట్ల విలువైన ఆస్తులున్నాయని వెల్లడించింది. 2019, నవంబర్ 27వ తేదీ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ, గోవా, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లో ఈ ఆస్తున్నాయని తెలిపింది. వేయి 15 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు అధికారులు. లక్షా 67 వేల 117 చదరపు అడుగుల ఇళ్ల స్థలాలున్నాయని, మొత్తం 29 భవనాలు ఉన్నాయని వెల్లడించారు. 1.90 కిలోల బంగారు ఆభరణాలు, రూ. 2.8 కోట్ల నగదున్నాయని తెలిపారు. 258 సెల్ ఫోన్లు, ఖరీదైన కార్లు,

నకిలీ వర్సిటీలో చేరని భారతీయులు

90మందిని అరెస్ట్ చేసిన యూఎస్ పోలీసులు

వాషింగ్టన్,నవంబరు28(ఆర్ఎన్ఎ): అమెరికాలోని నకిలీ యూనివర్శిటీలో చేరిన 90 మంది భారతీయ విద్యార్థులను అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. డెట్రాయిట్ మెట్రోపాలిటన్ ప్రాంతంలోని ఫార్మింగ్‌టన్ నకిలీ యూనివర్శిటీని మూసివేసిన హోంల్యాండ్ సెక్యూరిటీ అందులో చేరిన 250 మంది విద్యార్థులను అరెస్టు చేసింది. వారిలో 90మంది భారతీయ విద్యార్థులున్నారని తేలింది. మార్చి నెలలోనూ నకిలీ యూనివర్శిటీలో చేరిన 161 మంది విద్యార్థులను అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేశారు. నకిలీ యూనివర్శిటీ అని విద్యార్థులకు తెలిసినా, తరగతులు జరగకున్నా వారు చేరారని ఫెడరల్ పోలీసులు చెప్పారు. అమెరికాలో నాణ్యమైన విద్య పొందాలనే కలతో యూనివర్శిటీలో చేరిన విద్యార్థులను అరెస్టు చేయడం క్రూరమైన చర్యగా డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి సెనేటర్ ఎలిజబెత్ వారెన్ అభివర్ణించారు. కాగా నకిలీ విశ్వవిద్యాలయాల్లో చేరిన విద్యార్థులు అమెరికా రాయబార కార్యాలయం జారీ చేసిన వీసాతో చట్టబద్ధంగానే అమెరికాకు వచ్చారు. అమెరికాలో భారతీయ విద్యార్థుల అరెస్టుతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఘనంగా పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

సర్వభూపాల వాహనంపై ఊరేగిన అమ్మవారు

రాత్రి గజవాహనసేవలో పాల్గొన్న భక్తులు

తిరుపతి,నవంబరు28(ఆర్ఎన్ఎ): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో గురువారం అమ్మవారి కాళీయమర్ధన కృష్ణుడి వేషధారణలో సర్వభూపాల వాహనంపై ఊరేగారు. భక్తుల కోలాహలం మధ్య అమ్మవారు చిద్విలాసంగా అభయప్రదానం ఇచ్చారు. ఐదో రోజు బుధవారం రాత్రి అమ్మవారు శ్రీమహాలక్ష్మి రూపంలో గజవాహనంపై విహరించారు. అమ్మవారికి జరిగే అన్ని వాహనసేవల్లో గజవాహన సేవకు విశేష ప్రాధాన్యముంది. తిరుమల శ్రీవారి మూలమూర్తి కంఠాభరణమైన లక్ష్మీ కాసులహారం ధరించి గజవాహనంపై అమ్మవారు ఊరేగుతుండగా అశేష భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించారు. అంతకుముందు ఉదయం అమ్మవారు దివ్యమోహిని రూపంలో పల్లకిలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారిని స్వర్ణకమల తిరుచ్చిపై తిరువీధుల్లో ఊరేగిస్తూ అర్చకులు, అధికారులు చందనం కలిపిన నీటిని భక్తులపై చల్లుతూ వసంతోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సాయంత్రం వసంతోత్సవం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం, సాయంత్రం వాహనసేవల్లో పాల్గొని అలసిపోయిన అమ్మవారికి ఉపశమనం కల్పించేందుకు వసంతోత్సవం నిర్వహించారు. దీనిని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. వసంతోత్సవంలో భాగంగా చందనంతోపాటు పలురకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అమ్మవారికి విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం చల్లదనం కోసం చందనం జలాన్ని మాడ వీధుల్లో భక్తులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ ఉత్సాహంగా భక్తులపై వసంతాలు చల్లారు. వసంతోత్సవంలో పాల్గొన్న తరువాత అమ్మవారు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

సైకిలెక్కి సమస్యలు తెలుసుకున్న మంత్రి పువ్వాడ

ఖమ్మం పట్టణంలో అధికారులతో కలిసి పరిశీలన

నేరుగా ప్రజలను కలసి సమస్యలపై ఆరా

పారిశుద్యంపై చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు ఆదేశాలు

ఖమ్మం,నవంబరు28(ఆర్ఎన్ఎ): రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈ ఉదయం ఖమ్మం పట్టణంలో సైకిల్‌పై కలియతిరిగారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన మంత్రి స్థానికులను కలుసుకుని వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సమస్య ఉన్న ప్రదేశం వద్దకే నేరుగా వెళ్లి వాటి పరిష్కారం కోసం అధికారులకు ప్రత్యామ్నాయ సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో నెలకొన్న అనేక సమస్యలకు ఇప్పటికే పరిష్కారం చూపగలిగామన్నారు.

కాగా పారిశుద్ధ్యం నిరంతర పక్రియ. పారిశుద్ధ్యం నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోనే ఖమ్మంకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనేది తన ప్రయత్నమన్నారు. సైకిల్‌పై మున్సిపల్ కార్యాలయం నుండి బయల్దేరి కాస్బా బజార్, చర్చ్ కాంపౌండ్, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్, బోస్ బొమ్మ సెంటర్, మిర్చి మార్కెట్, పంపింగ్ వెల్ రోడ్, కిన్నెరసాని సర్కిల్, గాంధీ చౌక్, గోల్డ్ కాంప్లెక్స్, కమాన్ బజార్ గేటు, రావి చెట్టు బజార్, స్టేషన్ రోడ్ మీదుగా తిరిగి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ఇదే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. నగరంలోని పలు డివిజన్లలో సైకిల్ పై తిరుగుతూ రోడ్లు,పారిశుధ్యం,మంచి నీటి సరఫరాను పరిశీలించారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అందుతున్న సేవలు గురించిప్రజలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం సరిగాలేని ప్రాంతాలలో అధికారులపై సీరియస్ అయ్యారు. ఇప్పటికైన అధికారులు తీరుమార్చుకొని సమన్వయంతో పనిచేయాలని అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అభివృద్ధి ఫలాలు ప్రతీ ఒక్కరికీ చెందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజా ఆరోగ్యం బాగుండాలి అంటే పారిశుధ్య నిర్వహణ , త్రాగునీటి సరఫరా ముఖ్యం. కార్పొరేషన్ అధికారులు వాటిపై దృష్టి పెట్టాలని కోరారు. త్వరలోనే ఉమ్మడి ఖమ్మంజిల్లా లోని ఖమ్మం తో పాటు సత్తుపల్లి,మధిర, భద్రాచలం,మణుగూరు మునిసిపాలిటీలలో పర్యటిస్తానని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేసి నగర ప్రజలు మౌలిక సదుపాయాలతో పాటు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.మంత్రి పువ్వాడతో పాటు కలెక్టర్ ఆర్వీ కర్ణన్,జేసీ అనురాగ్ జయంతి,మేయర్ పాపాలాల్, పలువురు కార్పొరేటర్లు,అధికారులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో రక్షణకుప్రత్యేక టాస్క్‌ఫోర్స్

స్మగ్లింగ్‌ను నిరోధించడమే లక్ష్యంగా నిర్ణయం

ఫెన్సింగ్‌తో పాటు పారామిలిటరీ బలగాల మోహరింపు

అధికారులకు అమిత్ షా ఆదేశాలు

న్యూఢిల్లీ,నవంబర్28(ఆర్ఎన్ఎ): కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా సంచలన నిర్ణయం తీసుకున్నారు. దేశ సరిహద్దుల్లో రక్షణను కట్టుదిట్టం చేయడంతోపాటు స్మగ్లింగ్ నిరోధానికి స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా నిర్ణయించారు.పాకిస్థాన్, బంగ్లాదేశ్ ల సరిహద్దుల్లో స్మగ్లింగ్ జోరుగా సాగుతున్న నేపథ్యంలో దానికి తెర వేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని అమిత్ షా కేంద్ర హోంమంత్రిత్వశాఖ అధికారులను ఆదేశించారు. స్మగ్లింగ్ సాగుతున్న దేశ సరిహద్దుల్లో ఫెన్సింగ్ నిర్మించడంతోపాటు అక్కడ పారామిలటరీ బలగాలను మోహరించాలని మంత్రి కోరారు. స్మగ్లింగ్ సాగుతున్న దేశ సరిహద్దు మార్గాలను గుర్తించి దాన్ని నిరోధించేందుకు సత్వరం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉన్నతాధికారులకు సూచించారు.

పారామిలటరీ బలగాల డైరెక్టరు జనరల్, ఇంటలిజెన్స్ బ్యూరో చీఫ్, రీసెర్చ్ అండ్ అనాలిసిస్ విభాగం (రా) అధికారులు, సీబీఐ అధికారులతో అమిత్ షా సమీక్షా సమావేశం నిర్వహించి ఈ తాజా ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర బలగాలు స్మగ్లింగ్ నిరోధానికి అవసరమైన చోట స్థానిక రాష్ట్రాల పోలీసుల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి కోరారు. సరిహద్దుల్లో పారామిలటరీ దళాల మోహరింపుతో స్మగ్లింగ్ తోపాటు ఉగ్రవాదులు విదేశాల నుంచి అక్రమంగా చొరబడకుండా బ్రేకు వేయనున్నారు. ఐబీ, సీబీఐ, కస్టమ్స్, పోలీసులతో ఓ ప్రత్యేక బృందాన్ని కూడా నియమించనున్నారు.

పాకిస్థాన్ నుంచి డ్రగ్స్ పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లోకి స్మగ్లింగ్ అవుతున్న నేపథ్యంలో దీన్ని నివారించేందుకు కొత్త వ్యూహం పన్నాలని అమిత్ షా సూచించారు. పాకిస్థాన్ లోని ముర్రిక్కే, షాకూర్‌ఘడ్, నరోవాల్ ప్రాంతంలో ఉగ్రవాద శిబిరాలు నిర్వహిస్తుందని అందిన ఇంటలిజెన్స్ వర్గాల సమాచారంతో బీఎస్ఎఫ్ బలగాలను అప్రమత్తం చేశారు. పంజాబ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉగ్రవాదుల నిరోధానికి ఎస్ఐఏ, రా, ఐబీ, పంజాబ్ పోలీసులతో సంయుక్తంగా చర్యలు చేపట్టారు.

మరింత పటిష్టంగా ఎస్పీజీ

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభలో స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు సవరణ బిల్లుపై మాట్లాడారు. బిల్లుతో కొత్త చట్టాన్ని అమలులోకి తెస్తామని మంత్రి షా తెలిపారు. గతంలో ప్రభుత్వాలు.. ఎస్పీజీ భద్రతను అవసరానికి తగినట్లుగా నిర్వీర్యం చేశాయన్నారు. మొదట్లో ఎస్పీజీని కేవలం ప్రధానిని రక్షించేందుకు క్రియేట్ చేశారన్నారు. ప్రభుత్వాధినేతలను కాపాడుకునేందుకు చాలా వరకు దేశాలు ఎలైట్ రక్షక దళాలను నిర్వహిస్తున్నాయని షా తెలిపారు. సవరణలతో ఎస్పీజీని మరింత పటిష్టం చేయనున్నట్లు మంత్రి చెప్పారు. గతంలో ఒక ప్రధానిని, ఒక మాజీ ప్రధానిని హత్య చేసిన తర్వాత ఎస్పీజీ భద్రతను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఎస్పీజీ భద్రతను మాజీ ప్రధానులకు, వారి కుటుంబాలకు కూడా కల్పిస్తామని, కానీ వాళ్లు ప్రభుత్వం కేటాయించిన నివాసంలో ఉండాలని, అలాంటి వారికి అయిదేళ్ల పాటు భద్రత కల్పిస్తామన్నారు.

ఉల్లి ధరలకు రెక్కలు

50వేల బస్తాల ఉల్లి చోరీ

కోల్‌కతా,నవంబర్28(ఆర్ఎన్ఎ): ఉల్లి ధరలకు రెక్కలు రావడంతో చోరీ వస్తువుల్లో ఇప్పుడు అది కూడా చేరిపోయింది. ఉల్లి ధరలు కిలో వందకు అమ్మడంతో దానినికూడా చోరీ చేసే వారు తయారయ్యారు. ఇప్పటిదాక బంగారం, డబ్బు, విలువైన ఫర్నీచర్, ఇతర రకాల వస్తువులు చోరీకి గురవడం చూస్తుంటాం. చోరీలు చేసే వ్యక్తుల కన్ను ఇప్పుడు ఉల్లిగడ్డలపై పడింది. ఉల్లిగడ్డలు బంగారం కావడంతో ఎత్తుకు పోవడానికి వెనకాడడం లేదు. కిలో రూ. 100 పలుకుతూ..కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. దీంతో ఉల్లిగడ్డలను దొంగతనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా నగరంలో రూ. 50 వేల బస్తాల ఉల్లిగడ్డలను దొంగతనం చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈస్ట్ మిడ్నాపూర్ జిల్లాలో అక్షయ్ దాస్ అనే వ్యాపారికి సుతహత ప్రాంతం వద్ద దుకాణం ఉంది. నవంబర్ 26వ తేదీ మంగళవారం ఎప్పటిలాగే దుకాణాన్ని తెరిచాడు. కానీ షాపులో వస్తువులు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. దీంతో చోరీ జరిగిందని గ్రహించాడు. వెంటనే క్యాష్ బాక్స్ తెరిచి చూడగా..నగదు మాత్రం ఉంది. పక్కనే ఉన్న ఉల్లిగడ్డల బస్తాలు కనిపించలేదు. దీంతో వ్యాపారి..పోలీసులకు కంప్లయింట్ చేశాడు. రూ. 50 వేల విలువ ఉంటుందని వ్యాపారి వెల్లడించాడు.



నల్లగొండ జిల్లా కోదాడలో రూ.5లకే భోజనం పథకాన్ని ప్రారంభించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

కోదాడలోనూ అన్నపూర్ణ పథకం

5లకే భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి

సూర్యాపేట,నవంబర్28(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వం ప్రారంభించిన అన్నపూర్ణ పథకం విజయవంతం కావడంతో ఇప్పుడు దీనిని కోదడలోనూ ప్రారంబించారు. ఈపథకం కింద నిరుపేదలకు 5 రూపాయలకు భోజనం అందిస్తున్నారు. దీంతో నల్గొండ జిల్లాలోని కోదాడలోని పురపాలక సంఘం ఆవరణలోనూ బుధవారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నపూర్ణ భోజన పథకాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని హరేకృష్ణామూమెంట్ సౌజన్యంతో ప్రారంభించినట్టు మంత్రి తెలిపారు. జిల్లాలోని సూర్యాపేట పురపాలక సంఘం కార్యాలయంలోనూ గత కొన్నిరోజుల క్రితం ప్రారంభిస్తే విజయవంతమైందన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన ఈపథకానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. ఎంతో మంది పేదలు, నిరుద్యోగులు, కార్మికులు ఈపథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమానికి సహకరిస్తున్న హరేకృష్ణ మూమెంట్ వారిని మంత్రి జగదీశ్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మధిర తహసిల్ కార్యాలయంలో భట్టి తనిఖీలు

ఖమ్మం,నవంబరు28(ఆర్ఎన్ఎ): ఖమ్మం జిల్లా మధిర తహసీల్దార్ కార్యాలయాన్ని తెలంగాణ సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అకస్మీకంగా తనిఖీ చేశారు . రెవెన్యూకు సంబంధించిన వివరాలను తహసీల్దార్‌ను అడుగు తెలుసుకున్నారు. అర్హులైన రైతులందరికి పాస్ పుస్తకాలను ఇవ్వాలని ఆదేశించారు. రైతుల సమస్యలను ప్రశాంతంగా విని వాటిని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతులను కార్యాలయం చుట్టు తిరగకుండా చూసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్ ఛాలెంజ్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్

న్యూఢిల్లీ, నవంబర్28(ఆర్ఎన్ఎ) : గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ గురువారం తన నివాసంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎంపీలు సంతోష్‌కుమార్, కేశవరావు, బండా ప్రకాశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హరితహారం అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని హరిత తెలంగాణ చేశారన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎంపీ సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్‌లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా 4.5 కోట్లకు పైగా మొక్కలు నాటడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాల్సిందిగా పిలుపునిచ్చారు.

గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా పార్లమెంటు ఆవరణలో మొక్కలు నాటిన కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్. చిత్రంలో ఎంపిలు సంతోష్ కుమార్, కెకె ఉన్నారు.

2040 నాటికి క్లైమేట్ న్యూట్రల్ కానున్న లానెక్సెస్

హైదరాబద్, నవంబర్, 28: స్పెషాలిటీ కెమికల్స్ సంస్థ లానెక్సెస్ తనకు తానుగా ప్రతిష్టాత్మక శీ తోష్ణస్థితి రక్షణ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2040 నాటికి ఈ గ్రూప్ వాతావరణ తట స్థంగా మారాలని, తన గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను నేడు ఉన్న సుమారు 3.2 మిలియన్ టన్నుల ఆూ2వ స్థాయి నుండి తప్పించాలని భావిస్తోంది. ఇప్పటికే 2030 నాటికి, లానెక్సెస్ తన ఉద్గారాలను ప్రస్తుత స్థాయి 1.6 మిలియన్ టన్నుల ఆూ2వ తో పోలిస్తే 50 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

"పారిస్ ఒప్పందం ప్రకారం, భూతాపాన్ని రెండు డిగ్రీల కన్నా తక్కువకు పరిమితం చేయాలని ప్రపంచ సమాజం నిర్ణయించింది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరు భారీ స్థాయిలో ప్రయత్నించడం అవసరం. 2040 నాటికి వాతావరణ తటస్థతను సాధిం చాలనే మా లక్ష్యంతో, గ్లోబల్ స్పెషాలిటీ కెమికల్స్ సంస్థగా మా బాధ్యతను నెర వేరుస్తున్నాం.

ఉద్గారాలను తగ్గించేందుకు స్పష్టమైన వ్యూహం

2040 నాటికి కార్బన్ తటస్థంగా మారడానికి లానెక్సెస్ త్రిముఖ విధానాన్ని అనుసరిస్తోంది.

శీతోష్ణస్థితి రక్షణ కోసం భారీ ప్రభావం కనబరిచే ప్రాజెక్టుల ప్రారంభం:

రాబోయే కొన్నేళ్ళలో లానెక్సెస్ గ్రీన్ హౌస్ వాయువులను గణనీయంగా తగ్గిం చేందుకు ప్రత్యేక ప్రాజెక్టులను ప్రవేశపెడుతుంది. ఉదాహరణకు, ఈ గ్రూప్ ప్రస్తు తం తన ఆంట్వెర్ప్ సైట్ వద్ద నైట్రస్ ఆక్సైడ్ డికంపోజిషన్ కోసం ఒక కేంద్రాన్ని నిర్మిస్తోంది. ఈ నూతన కేంద్రం 2020 లో కార్యకలాపాలు ప్రారంభించనుంది. వార్షిక గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను 150,000 టన్నుల ఆూ2వ మేరకు తగ్గి స్తుంది. 2023లో రెండవ విస్తరణ తరువాత, ఆూ2వ ఉద్గారాలు మరో 300,000 టన్నుల మేర తగ్గుతాయి.

ఉద్గారాలు మరియు వృద్ధిని విడదీయడం:

లానెక్సెస్ వృద్ధిపథంలో ఉంది. ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ, ఆయా వ్యాపార విభాగాలలో గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు తగ్గిపోతున్నాయి. దీనికి అద నంగా, సాంకేతిక సామర్థ్యంతో పాటు, పరిపాలన సాధనాలలో మార్పులు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఒప్పందానికి తూట్లు పొడిచిన శివసేన

మూడు పార్టీల కూటమిపై మండిపడ్డ అమిత్ షా

న్యూఢిల్లీ,నవంబర్27(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో ఏర్పడనున్న 'మహా అఘాడి' సర్కార్‌పై బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విరుచుకుపడ్డారు. అలాగే శివసేనపై నిప్పులు చెరిగారు. బీజేపీ-శివసేన కూటమికి మహారాష్ట్ర ప్రజలు మెజారిటీ స్థానాలు కట్టబెడితే, ప్రజాతీర్పును శివసేన పరిహసించిందని ఆయన వరుస ట్వీట్లలో విమర్శలు ఎక్కుపెట్టారు. ఎన్నికల మందు బీజేపీ, శివసేన మధ్య కుదిరిన ఒప్పందానికి శివసేన తూట్లు పొడిచిందని, ముఖ్యమంత్రి పదవి ఇస్తామని తామెప్పుడూ శివసేనకు హామీ ఇవ్వలేదని అమిత్‌షా పునరుద్ఘాటించారు. ప్రజాతీర్పును శివసేనే వంచించింది. బీజేపీ ఎంతమాత్రం వంచనకు పాల్పడలేదు. ఎమ్మెల్యేలను క్యాంపుల్లో పెట్టిన వారే...ఎన్నికల ముందు పొత్తు పేరుతో ఇవాళ బీజేపీని నిందిస్తున్నారు. సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి ఆ మూడుపార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి' అని మహా వికాస్ అఘాడి కూటమిపై ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో తాము ఎలాంటి హామీ ఇవ్వలేదనే తాను మరోసారి చెప్పదలచుకున్నానని, ఆదిత్య ఠాకరే కానీ ఉద్ధవ్ ఠాకరే కానీ వేదికపై ఉన్న ప్రతిసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్ ఉంటారని తాము చెబుతూ వచ్చామన్నారు. మరి అప్పుడే వాళ్లు ఎందుకు దాన్ని వ్యతిరేకించలేకపోయారని అమిత్‌షా ఆ ట్వీట్‌లో నిలదీశారు. బిజెపితో పోటీ చేసి శివసేన ఎమ్మెల్యేలు గెలవలేదు. మోదీ పోస్టర్ పెట్టుకోకుండా గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. శివసేన సమావేశాల్లోనూ అందరికంటే మోదీజీ కటౌట్లే పెద్దగా పెట్టుకుని ప్రచారం చేసుకున్నారు. ఈ విషయం మహారాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు తెలియదనుకుంటున్నారా?' అని అమిత్‌షా నిలదీశారు. ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహం కారణంగానే 'మహా వికాశ్ అఘాడి' సర్కార్ ఏర్పాటు జరుగుతోందన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీ

ఖమ్మం,నవంబర్28(ఆర్ఎన్ఎ): ఖమ్మం పత్తి మార్కెట్, రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో శ్రీ సాయిబాలాజీ జిన్నింగ్ మిల్లు, పొన్నెకల్, మేడేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో తేమ శాతం పరీక్షా కేంద్రంను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ శ్రీ కర్ణన్ , జేసీ హనుమంత్ కోడింబా, మేయర్ పాపాలాల్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఝాన్సీ లక్ష్మీ కుమారి తదితరులు ఉన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. వారం క్రితం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభించిన పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలిస్తున్నాం. ఈ ఏడాది ధాన్యం, పత్తి సాగు విస్తారంగా వచ్చింది. అందుకు అనుగుణంగా ప్రతి రైతు నుండి పత్తి, ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు.పత్తి మద్దత్తు ధర రికార్డ్ స్థాయిలో రూ. 5,500 కల్పించామని పువవాడ వెల్లడించారు.

కాశ్మీర్‌లో హింసకు పాక్ పన్నాగం

ఉగ్రవాదులకు ఐఎస్ఐ తాజా ఆదేశాలు

ఇంటిలిజెన్స్ వర్గాలకు సమాచారం

శ్రీనగర్,నవంబర్28(ఆర్ఎన్ఎ): పాక్ ప్రేరేపిత హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులకు ఆ దేశ గూఢాచార సంస్థ ఐఎస్ఐ సంచలన ఆదేశాలు జారీ చేసింది. జమ్మూకశ్మీర్‌లోని పోలీసులు, సరిహద్దు గ్రామాల సర్పంచులు లక్ష్యంగా చేసుకొని దాడులు చేయాలని హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులను ఐఎస్ఐ ఆదేశించింది. కశ్మీర్ లో ప్రస్తుతం కార్యకలాపాలు సాగిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ కార్యకలాపాలను పెంచేందుకు వీలుగా పోలీసులు, సర్పంచులపై దాడులు చేయాలని ఐఎస్ఐ కోరింది. కశ్మీర్ లోయలో శాంతిని విచ్ఛిన్నం చేసేందుకు హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ రియాజ్ నైకో కార్యకలాపాలు సాగిస్తున్నాడని ఇంటలిజెన్స్ వర్గాలకు కూడా సమాచారం అందింది. లష్కరే తోయిబా కమాండర్ అష్ఫాక్ బర్వాల్ , యూసుఫ్ ఖ్వారీ, జైషే మహ్మద్ ఉగ్రవాది రహమాన్ ఖాన్ తదితరులతో జరిగిన రహస్య సమావేశంలో భారతదేశంలోకి ఉగ్రవాదులను అక్రమంగా చొరబడేలా చేయాలని ఐఎస్ఐ అధికారులు సూచనలు చేశారని సమాచారం. ఇటీవల జమ్మూకశ్మీర్ లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచుల పేర్లతో టార్గెట్ జాబితాను రూపొందించాలని ఐఎస్ఐ కోరింది. పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని తాము ఇచ్చిన పిలుపును పట్టించుకోని సర్పంచులపై దాడులకు ఉగ్రవాదులు సమాయత్తం అవుతున్నారని సమాచారం. ఉగ్రవాదులపై దాడులు చేస్తున్న పోలీసులను లక్ష్యంగా చేసుకొని దాడులకు సమాయత్తం కావాలని ఐఎస్ఐ ఉగ్రవాదులకు సూచించారని ఇంటలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది.

శివాజీ పార్క్‌లో ప్రమాణమా?

అభ్యంతరం వ్యక్తం చేసిన హైకోర్టు

ముంబై,నవంబర్28(ఆర్ఎన్ఎ): మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాకరే గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్న తరుణంలో.. ఈ కార్యక్రమ వేదిక భద్రతపై బోంబే హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. శివాజీ పార్కు లాంటి ఓ పబ్లిక్ గ్రౌండ్‌లో తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిది కాదని వ్యాఖ్యానించింది. ఇందువల్ల తక్కిన వారు కూడా మునుముందు ఇలాంటి కార్యక్రమాల కోసం ఇదే మైదానాన్ని ఉపయోగించుకుంటారని ధర్మాసనం పేర్కొంది. దాదార్‌లోని శివాజీ పార్కులో గురువారం సాయంత్రం మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉద్ధవ్ ఠాకరే ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే క్రీడా మైదానంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా నిరోధించాలంటూ వేకోమ్ ట్రస్ట్ అనే ఎన్జీవో సంస్థ బోంబే హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎస్సీ ధర్మాధికారి, ఆర్ఐ చగ్లా ధర్మాసనం... రేపటి కార్యక్రమంపై మేము ఏమీ మాట్లాడదల్చుకోలేదు. అయితే అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని మాత్రం ప్రార్థిస్తున్నాం... అని పేర్కొంది. కాగా ఓ ఎన్జీవో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం మేరకు 2010లో ఈ ప్రాంతాన్ని హైకోర్టు 'సైలెన్స్ జోన్'గా ప్రకటించడం గమనార్హం.